
TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
గురువారం 1 ఆగస్టు 2024

## చిన్నారిపై హత్యాచారం.. నిందితుడికి ఉరే సరి




సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ గురువారం 1 ఆగస్టు 2024 పేజీలు :16 వెల :రూ 6/-

# అట్టుడికిన అసెంబ్లీ

## అక్కలు ఇక్కడ ముంచి అక్కడ తేలారు - సీఎం రేవంత్ వ్యాఖ్యలతో దుమారం



- కేటీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సూచన
- నన్ను ఎందుకు టార్గెట్ చేస్తున్నారని సబిత ఆవేదన
- 'తమ్ముడూ' అంటూనే ఆమె మోసం చేశారని సీఎం వ్యాఖ్య
- ఆమె పార్టీ మారి నాకు ప్రతిపక్ష నేత హెూదా లేకుండా చేశారు: భట్టి
- సీఎం వ్యాఖ్యలపై భారాస సభ్యుల అభ్యంతరం క్షమాపణకు పట్టు
- ఇరుపక్షాల వాదోపవాదాలతో శాసనసభలో గందరగోళం
- నిరసనల మధ్యే ద్రవ్య వినిమయ బిల్లుకు ఆమోదం



**అక్షరవిజేత తెలంగాణ**

అరుపులు.. కేకలు.. గందరగోళ పరిస్థితుల మధ్య ద్రవ్య వినిమయ బిల్లుకు శాసనసభ బుధవారం ఆమోదం తెలిపింది. తమ సభ్యురాలిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ భారాస సభ్యులంతా ఆందోళనకు దిగడంతో మధ్యాహ్నం ఒకటిన్నరకు వాయిదా పడ్డ సభ మూడున్నర గంటలకు తిరిగి ప్రారంభమైనా పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో నిరసనల మధ్యే తదుపరి చర్చ, సమాధానం లేకుండా ద్రవ్య వినిమయ బిల్లు ఆమోదం పొందింది. బుధవారం ఉదయం ఉప ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క ద్రవ్య వినిమయ బిల్లును ప్రవేశపెట్టారు. దీనిపై ప్రతిపక్ష భారాస తరఫున కేటీఆర్ మాట్లాడారు. ఈ సమయంలో అధికార, విపక్ష సభ్యుల మధ్య పలు దఫాలు వాదోపవాదాలు జరిగాయి. కేటీఆర్ మాట్లాడుతుండగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకుని 'వెనక ఉన్న అక్కల మాట వింటే మీ పరిస్థితి జూబ్లీ బస్టాండే' అంటూ వ్యాఖ్యానించారు. దీంతో భారాస సభ్యులు ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ సభ్యులు కూడా గట్టిగా మాట్లాడారు. తనను లక్ష్యంగా చేసుకొని ముఖ్యమంత్రి ఎందుకు మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని, కాంగ్రెస్‌లోకి వస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని, ఉన్నత స్థానానికి చేరుకుంటారని చెప్పానని సబితా ఇంద్రారెడ్డి పేర్కొనగా.. మీ పేరును ముఖ్యమంత్రి ప్రస్తావించలేదని మంత్రి సీతక్క సమాధానమిచ్చారు. వాదోపవాదాలు తీవ్రస్థాయికి చేరడంతో సీఎం మళ్లీ జోక్యం చేసుకొని.. 'మా మధ్య జరిగిన చర్చను సబితా ఇంద్రారెడ్డి బయటపెట్టారు. ఆమె చెప్పింది వాస్తవమే. ఎంపీగా పోటీకి దిగాలని నన్ను కాంగ్రెస్‌లోకి ఆహ్వానించిన ఆమె.. ఆ తర్వాత భారాసలోకి వెళ్లి వ్యతిరేకంగా పనిచేశారు. ఆ ఉద్దేశంతోనే నమ్మొద్దని అన్నాను. గవర్నర్‌కు ఆహ్వానం పలకడానికి వెళ్లాల్సి ఉంది. ఈ అంశంపై తర్వాత చర్చకు సిద్ధమే' అని అన్నారు. 'తమ్ముడూ' అంటూనే సబితా ఇంద్రారెడ్డి తనను మోసం చేశారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. తానేం మోసం చేశానని, కాంగ్రెస్‌లోకి వస్తే భవిష్యత్తు ఉంటుందని చెప్పానని, తనను ఎందుకు టార్గెట్ చేస్తున్నారో అర్థం కావడం లేదని సబిత ఆవేదన వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క జోక్యం చేసుకుంటూ.. సబితా ఇంద్రారెడ్డి పార్టీ మారి తనకు ప్రతిపక్ష నేత హెూదా లేకుండా చేశారని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, సబితపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాల్సిందేనని భారాస సభ్యులు పట్టుబట్టారు. సభ్యుల్ని రెచ్చగొట్టవద్దని, తర్వాత సబితా ఇంద్రారెడ్డికి మాట్లాడే అవకాశం ఇస్తానని కేటీఆర్‌కు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ చెప్పారు. అయినా గొడవ సద్దుమణగకపోవడం.. ఇరువైపులా వాదోపవాదాలు వివరాలు 2 పేజీలో

## మూడు నెలల్లో క్రమబద్ధీకరణ

- ఎల్ఆర్ఎస్ మార్గదర్శకాలు జారీచేసిన ప్రభుత్వం
- ఈ వారం నుంచే దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ ప్రారంభం
- ప్లాట్లు, లేఅవుట్ల క్రమబద్ధీకరణకు 3, 4 దశల్లో పరిశీలన



**అక్షరవిజేత తెలంగాణ**

రాష్ట్రంలో అక్రమ లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మూడు నెలల్లో దరఖాస్తులను పరిశీలించి అర్హమైన వాటిని క్రమబద్ధీకరించాలని నిర్ణయించింది. ఆగస్టు మొదటి వారం నుంచే ఈ ప్రక్రియను ప్రారంభించాలని ఆదేశించింది. ఆ మేరకు మార్గదర్శకాలు జారీచేస్తూ పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి ఎం.దానకిశోర్ బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. ప్లాట్ల దరఖాస్తులను మూడు దశల్లో, లేఅవుట్ల దరఖాస్తులను నాలుగు దశల్లో పరిశీలించాలని నిబంధనల్లో పేర్కొన్నారు. అనంతరం వాటిలో అర్హమైన వాటిని నిర్ధారిత ఫీజులు వసూలు చేసి క్రమబద్ధీకరిస్తారు.

**25 లక్షల దరఖాస్తులు**

స్థలాలు, లేఅవుట్ల క్రమబద్ధీకరణకు 2020 నుంచి సుమారు 25 లక్షల మంది దరఖాస్తు చేశారు. న్యాయస్థానాల్లో వ్యాజ్యాలు ఉండటంతో అవి పరిష్కారానికి నోచుకోలేదు. ఇళ్లు నిర్మించుకోవాలనుకునే వారికి మాత్రం.. 'కోర్టు తీర్పునకు లోబడతామంటూ' అఫిడవిట్ తీసుకుని అధికారులు అనుమతులు ఇస్తున్నారు. గత డిసెంబరులో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుంచి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనపై తర్జనభర్జనలు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఉత్తర్వుల జారీతో దరఖాస్తుదారుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

**తొలుత సీజీజీ పరిశీలన**

ఆయా దరఖాస్తులను సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ) ముందస్తుగా పరిశీలిస్తుంది. వివిధ నిబంధనల ఆధారంగా కంప్యూటర్ ద్వారా వడపోస్తుంది. ఆయా ఆస్తులు నిషేధిత జాబితాలో ఉంటే.. గుర్తించి దరఖాస్తుదారులకు సమాచారం పంపుతుంది.

# మా వాళ్ళు ఏమయ్యారు?

- నా భర్త ఎక్కడున్నాడు? కన్నీటితో ఓ ఇల్లాలి ప్రశ్న..
- నా భార్య ఏమైందో! ఓ భర్త ఆవేదన..
- మా పిల్లలు ఎవరికైనా కన్పించారా? కన్నవాళ్ల ఆక్రోశం
- భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలమైన కేరళ రాష్ట్రం వయనాడ్ జిల్లాలోని మండక్కై జంక్షన్, చూరాల్‌మల ప్రాంతాల్లో ఇలాంటి ఆక్రందనలే వినిపిస్తున్నాయి.
- ఎటు పరికించినా నేలకూలిన భవనాలు, బురద నిండిన వీధులు, భారీ బండరాళ్లు, వాటికింద నలిగిన జీవితాలే కన్పిస్తున్నాయి.
- మొత్తంగా ఆయా గ్రామాలు మృత్యు దిబ్బలుగా మారిపోయాయి. ఈ ఘోర ఘటనలో మృతుల సంఖ్య 167కి చేరగా..ఇంకా 191 మంది ఆచూకీ దొరకడం లేదు.



కేరళ జల ప్రళయం అంతులేని విషాదాన్ని మిగిల్చింది. భారీ వర్షాలకు కొండ చరియలు విరిగిపడి ఊళ్లపై పడిన ఘటనలో మృతుల సంఖ్య 167కు చేరింది. ఇంకా 191 మంది ఆచూకీ దొరకడం లేదు. 219 మందికి గాయాలయ్యాయి. చనిపోయిన వారిలో 22 మంది పిల్లలున్నారు. నేలకూలిన భవనాలు, బురద నిండిన వీధులు, నిట్టనిలువునా చీలిపోయిన ప్రాంతాలు, భారీ రాళ్లతో మండక్కై జంక్షన్, చూరాల్‌మల పట్టణం మృత్యు దిబ్బలుగా మారిపోయాయి. ఈ ప్రాంతంలో వ్యాపారానికి, పర్యాటకానికి అత్యంత కీలక ప్రదేశాలు ఆనవాళ్లు కోల్పోయాయి. పైకప్పు కోల్పోయిన భవనాలు, ధ్వంసమైన వాహనాలు, భారీ రాళ్లు, బురదతో గుర్తించలేకుండా మారిపోయాయి. 'మొత్తం కోల్పోయాం. వివరాలు 2 పేజీలో

## టీచర్ల సభకు రండి!

**అక్షరవిజేత తెలంగాణ**



రాష్ట్రంలో దాదాపు 30 వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించినందుకు కృతజ్ఞతగా ఆగస్టు 2న నిర్వహించనున్న సభకు హాజరుకావాలని ఉపాధ్యాయ ఐకాస నేతలు బుధవారం సీఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు. జాక్టో, టీటీజాక్, యూఎస్‌పీసీలోని పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు బీరెల్లి కమలాకర్‌రావు, మారెడ్డి అంజిరెడ్డి, కృష్ణుడు, మట్టపల్లి రాధాకృష్ణ, అశోక్‌కుమార్, లింగారెడ్డి, మణిపాల్‌రెడ్డి తదితరులు సీఎంను కలిశారు. వారి వెంట ఆచార్య కోదండరాం కూడా ఉన్నారు. ఉపాధ్యాయ సమస్యలపై తన సలహాదారు వేం నరేందర్‌రెడ్డితో చర్చించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వారికి సూచించారు. తర్వాత నరేందర్‌రెడ్డి, కోదండరాంతో సంఘాల నేతలు వివిధ సమస్యలు, సభ ఏర్పాట్లపై చర్చించారు. అనంతరం ఉపాధ్యాయ సంఘాల నేతలు మాట్లాడుతూ.. పాఠశాలలకు ఉచిత విద్యుత్తు సరఫరా, పరిశుభ్రత కోసం స్వచ్ఛ కార్మికుల నియామకం తదితర అంశాలను సీఎం ఆగస్టు 2న అధికారికంగా ప్రకటించే అవకాశముందన్నారు. బీఈడీ విద్యార్హత ఉన్న వారికి కూడా పదోన్నతి కల్పించాలన్న డిమాండ్‌పై సానుకూల నిర్ణయం రావొచ్చని భావిస్తున్నారు. వివరాలు 2 పేజీలో






# అట్టుడికిన అసెంబ్లీ

**అక్షరవిజేత  తెలంగాణ బ్యూరో**

**మొదటిపేజీ తరువాత**

సబితా ఇంద్రారెడ్డి తనను మోసం చేశారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. తానేం మోసం చేశానని, కాంగ్రెస్‌లోకి వస్తే భవిష్యత్తు ఉంటుందని చెప్పానని, తనను ఎందుకు టార్గెట్ చేస్తున్నారో అర్థం కావడం లేదని సబిత ఆవేదన వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క జోక్యం చేసుకుంటూ.. సబితా ఇంద్రారెడ్డి పార్టీ మారి తనకు ప్రతిపక్ష నేత హెూదా లేకుండా చేశారని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, సబితపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాల్సిందేనని భారాస సభ్యులు పట్టుబట్టారు. సభ్యుల్ని రెచ్చగొట్టవద్దని, తర్వాత సబితా ఇంద్రారెడ్డికి మాట్లాడే అవకాశం ఇస్తానని కేటీఆర్‌కు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ చెప్పారు. అయినా గొడవ సద్దుమణగకపోవడం.. ఇరువైపులా వాదోపవాదాలు తీవ్రం కావడంతో సభను స్పీకర్ వాయిదా వేశారు.

**మాట్లాడే అవకాశం ఇవ్వాలని భారాస నిరసన**

మధ్యాహ్నం సభ ప్రారంభం కాగానే భారాస సభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, కోవ లక్ష్మి తమకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని స్పీకర్‌ను కోరారు. ఆయన అనుమతించకపోవడంతో నిరసన వ్యక్తం చేశారు. స్పీకర్ ప్రసాద్‌కుమార్ సూచన మేరకు భాజపాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి మాట్లాడటం మొదలుపెట్టగానే భారాస సభ్యులంతా లేచి తమ పార్టీ మహిళా ఎమ్మెల్యేలకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరారు. మహేశ్వర్‌రెడ్డి మాట్లాడిన తర్వాత మైక్ ఇస్తానని స్పీకర్ చెప్పడంతో భారాస సభ్యులు స్పీకర్ పోడియం వైపు దూసుకెళ్లారు. ముందుజాగ్రత్త చర్యగా పెద్దసంఖ్యలో మార్షల్స్‌ను సభలోకి పిలిపించారు. మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతున్న సమయంలో భారాస సభ్యులు పెద్దగా కేకలు పెట్టడంతో కొద్దిసేపు సభలో ఏం జరుగుతుందో అర్థం కాలేదు. మజ్లిస్ సభ్యుడు అక్బరుద్దీన్ జోక్యం చేసుకుని మాట్లాడుతూ.. సబితా ఇంద్రారెడ్డి పేరు ప్రస్తావించినందువల్ల ఆమెకు మాట్లాడే హక్కు ఉంటుందని, ఆమెకు మైక్ ఇవ్వడం సమంజసమని అన్నారు. అయినా భారాస సభ్యులు ఆందోళన కొనసాగించడంపై స్పీకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్‌ను ఉద్దేశించి.. 'మీలా నేను మాట్లాడలేను. దయచేసి కూర్చోండి' అని సూచించారు. మంత్రి శ్రీధర్‌బాబు కల్పించుకొని.. సభలో ఎవరి పేరునూ సీఎం ప్రస్తావించలేదని, జవాబు చెప్పే అవకాశం ఇస్తారు కాబట్టి అంతా కూర్చోవాలని విజ్ఞప్తి చేశారు. మహిళా సభ్యులు స్పీకర్ పోడియం ఎదుట బైఠాయించారు. వారిని ఓ భారాస సభ్యుడు ఫొటో తీయడంతో.. గత ప్రభుత్వ హయాంలో తాము పోడియం వద్ద బైఠాయించినా, ప్లకార్డులు పట్టుకున్నా తప్పు అన్నారని, ఇప్పుడు ఫొటోలు కూడా తీస్తున్నారని మంత్రి సీతక్క అభ్యంతరం తెలిపారు. భారాస సభ్యులు నినాదాల మధ్యే భట్టి బడ్జెట్ ప్రసంగాన్ని కొనసాగించారు. భట్టి మాట్లాడుతుండగానే రేవంత్‌రెడ్డి సభలోకి రావడంతో భారాస సభ్యులు నినాదాల జోరు పెంచారు. భారాస సభ్యుల నినాదాల మధ్యే భట్టి ద్రవ్య వినియమ బిల్లును ప్రవేశపెట్టారు. దీన్ని ఆమోదించినట్లు స్పీకర్ ప్రకటించి సభను.. గురువారం ఉదయం 10 గంటల వరకు వాయిదా వేశారు.

**నేనేం చేశాను?: సబితా ఇంద్రారెడ్డి**

కేటీఆర్ వెనుక కూర్చున్న అక్కలు ముంచుతారని ముఖ్యమంత్రి అనడంపై సబితా ఇంద్రారెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. 'కాంగ్రెస్‌లోకి ఆయన్ను ఆహ్వానించింది నేను. పార్టీలోకి వస్తే ఆశాకిరణంగా మారతారని, భవిష్యత్తులో సీఎం అవుతారని చెప్పాను. ఆ మాట తప్పని గుండెపై చేయివేసుకొని చెప్పమనండి? ఎన్నికల సందర్భంగా మా నియోజకవర్గానికి ప్రచారానికి వచ్చినపుడు కూడా 'సబితక్క పొద్దున ఒక పార్టీ.. సాయంత్రం మరో పార్టీలో ఉంటార'ని నన్ను విమర్శించారు. ఒకప్పుడు మీరు ఏ పార్టీలో ఉన్నారు? ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారు? మీరు పార్టీలు మారలేదా? అసలు నేనేం చేశాను? నన్ను ఎందుకు టార్గెట్ చేస్తున్నారో అర్థం కావడం లేదు' అని ఆమె అన్నారు.

**వారిని నమ్ముకుంటే జూబ్లీ బస్టాండ్‌లో కూర్చోవాల్సిందే: రేవంత్‌రెడ్డి**

కేటీఆర్ తరచూ ప్రభుత్వంతో కలిసివస్తామని.. సహకరిస్తామని చెబుతున్నారు. ప్రతిపక్ష నాయకుడు సభకే రావడం లేదు. ఇక కలిసి వస్తామంటే నమ్మేదెలా? మీ వెనకున్న అక్కల్ని నమ్ముకుంటే మీరు జూబ్లీ బస్టాండ్‌లో కూర్చోవాల్సిందే. మా ఇద్దరి మధ్య జరిగిన కొన్ని వ్యక్తిగత అంశాలను సబితక్క సభలో చెప్పినందువల్ల నేనూ అసలు ఏం జరిగిందన్నది చెప్పక తప్పదు. 2018లో కొడంగల్ నుంచి నేను పోటీ చేసి ఓడిపోయాను. 2019లో మల్కాజిగిరి ఎంపీగా పోటీ చేయాలని, అండగా ఉంటానని, గెలిపించే బాధ్యత తీసుకుంటానని సబితక్క నాకు హామీ ఇచ్చారు. టికెట్ రాగానే అప్పటి తెరాసలోచేరి మంత్రి పదవి దక్కించుకున్నారు. 'తమ్ముడూ' అంటూ ఆమె నన్ను మోసం చేశారు.

**మీ స్వార్థం కోసం సీఎల్పీ లేకుండా చేశారు?: భట్టి**

2004కు ముందు సబితా ఇంద్రారెడ్డి వేరే పార్టీలో ఉంటే.. కాంగ్రెస్ టికెట్ ఇచ్చి మంత్రిని చేసింది. ఏకంగా పదేళ్లపాటు కీలక మంత్రి పదవులు ఇచ్చాం. పార్టీ నన్ను సీఎల్పీ నేతను చేసింది. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ దళితుడిని సీఎల్పీ నేతగా నియమించలేదు. పార్టీ మారతారని తెలిసి అందరం సబితాను బతిమిలాడాం. అయినా స్వార్థం కోసం పార్టీ మారి.. నాకు ప్రతిపక్ష నేత హెూదా లేకుండా చేశారు. ఇదంతా తెలిసి ఏ ముఖం పెట్టుకొని సభా నాయకుడిని అంటారు? ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది మీరు. బాధపడాల్సింది మేం కదా. ఇటీవల పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటు వేయాలని సబితతోనే గవర్నర్‌కు ఫిర్యాదు చేయించారు. మీరు పార్టీ మారి.. మీరే ఫిర్యాదు చేశారు.

**చర్చ లేకుండానే మండలిలో ద్రవ్య వినిమయ బిల్లు ఆమోదం**

శాసనమండలిలో ఎలాంటి చర్చ లేకుండానే ద్రవ్య వినిమయ బిల్లు ఆమోదం పొందింది. బిల్లు ప్రవేశపెట్టడం.. ఆమోదం పొందడం.. సభ గురువారానికి వాయిదా పడటం అన్నీ కొద్ది క్షణాల వ్యవధిలోనే జరిగిపోయాయి. బుధవారం ఉదయం సభ ప్రారంభం అయ్యాక తొలుత 'ప్రత్యేక అంశం'పై పలువురు సభ్యులు మాట్లాడారు. 11 గంటలకు వాయిదాపడ్డ మండలి ఆ తర్వాత సాయంత్రం 4 గంటలకు ప్రారంభమైంది. అప్పుడు సభలో స్వల్ప సంఖ్యలోనే సభ్యులు ఉన్నారు. శాసనసభలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పట్ల సీఎం రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని.. ఈ విషయంపై మాట్లాడేందుకు అనుమతి ఇవ్వాలంటూ భారాస సభ్యురాలు వాణీదేవి మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. భారాస పక్షనేత మధుసూదనాచారి కూడా లేచి మాట్లాడేందుకు అనుమతివ్వాలని కోరారు. అది శాసనసభలో జరిగిన విషయమని.. ద్రవ్య వినిమయ బిల్లును ప్రవేశపెట్టాల్సి ఉందని ఛైర్మన్ పేర్కొన్నారు. సాయంత్రం 4.10 గంటలకు ఉప ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క ద్రవ్య వినిమయ బిల్లును ప్రవేశపెట్టారు. బిల్లుకు మండలి ఆమోదం తెలిపినట్లు ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రకటిస్తూనే సభను వాయిదా వేశారు. అదే సమయంలో భారాస సభ్యులు తమకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదంటూ సభ నుంచి వాకౌట్ చేశారు.%

# చిన్నారిపై హత్యాచారం.. నిందితుడికి ఉరే సరి

**కింది కోర్టు విధించిన శిక్షను సమర్థించిన హైకోర్టు**

**నార్సింగిలో 2017 నాటి ఘటనపై సంచలన తీర్పు ఇచ్చిన న్యాయస్థానం**

**అత్యంత అరుదైన కేసుగా వ్యాఖ్య**

**అక్షరవిజేత  తెలంగాణ బ్యూరో**

**మొదటిపేజీ తరువాత**

రంగారెడ్డి జిల్లా నార్సింగి ఠాణా పరిధిలో ఏడేళ్ల కిందట ఐదేళ్ల చిన్నారిపై జరిగిన హత్యాచారం కేసులో నిందితుడికి కింది కోర్టు విధించిన ఉరి శిక్షను ఖరారు చేస్తూ బుధవారం హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తెలుగు రాష్ట్రాల్లో... కింది కోర్టులు విధించిన ఉరిశిక్షను హైకోర్టు ఖరారు చేయడం ఇదే మొదటిసారి. నార్సింగి అలకాపురి టౌన్‌షిప్‌లో భవన నిర్మాణ కార్మికుల శిబిరం వద్ద 2017 డిసెంబరు 12న మధ్యాహ్నం వేళ ఆడుకుంటున్న చిన్నారికి మధ్యప్రదేశ్‌కు చెందిన దినేష్‌కుమార్ దార్నే అనే వ్యక్తి చాక్‌లెట్ ఇప్పిస్తానని ఆశచూపాడు. బాలిక తల్లి అతన్ని చూసినా పక్కింటి వ్యక్తే కావడంతో అభ్యంతరం చెప్పలేదు. తనవెంట వచ్చిన బాలికను పొదల్లోకి తీసుకెళ్లిన దినేష్ ఆమెపై రెండుసార్లు అత్యాచారం చేశాడు. విషయాన్ని బయట చెబుతుందేమోనని భావించి అప్పటికే అపస్మారక స్థితిలో ఉన్న చిన్నారి తలపై సిమెంట్ రాయితో బాది చంపేశాడు. ఏమీ తెలియనట్లు వెనక్కి వచ్చాడు. సాయంత్రం వరకు కుమార్తె ఆచూకీ తెలియకపోవడంతో తల్లిదండ్రులు... దినేష్‌ను అనుమానిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల ఎదుట నిందితుడు నేరాన్ని అంగీకరించాడు. వాంగ్మూలాలు, ఆధారాలను పరిశీలించిన రంగారెడ్డి జిల్లా కోర్టు 2021 ఫిబ్రవరి 9న దినేష్‌కు ఉరిశిక్ష విధించింది. తన తీర్పును ఖరారు చేయాలని హైకోర్టుకు నివేదించింది. అనంతరం 2023లో జిల్లా కోర్టు విధించిన ఉరిశిక్షను రద్దు చేయాలని కోరుతూ దినేష్‌కుమార్ క్రిమినల్ అప్పీలు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ పి.శ్యాంకోశీ, జస్టిస్ సాంబశివరావునాయుడుతో కూడిన ధర్మాసనం సుదీర్ఘ విచారణ చేపట్టి బుధవారం తీర్పు వెలువరించింది.

**ఇది క్షమార్హం కాదు: జస్టిస్ సాంబశివరావునాయుడు**

సాక్ష్యాధారాల్లో చూపిన గాయం బాలికను ఎంత తీవ్రంగా గాయపరిచిందో తేలిందని న్యాయమూర్తి జస్టిస్ సాంబశివరావునాయుడు తన తీర్పులో పేర్కొన్నారు. "ఆ చిన్నారి నిందితుడి వెంట అమాయకంగా వెళ్లి అత్యంత భయానక స్థితిలో ప్రాణాలు కోల్పోయింది. జీవనోపాధి కోసం ఒడిశా నుంచి వచ్చిన కుటుంబం కుమార్తెను పోగొట్టుకుంది. పొరుగింట్లోని వ్యక్తి తన కూతుర్ని తీసుకెళుతున్నా... ఆ తల్లి ప్రమాదాన్ని ఊహించలేదు. అలాంటి నమ్మకాన్ని వమ్ము చేస్తూ... నిందితుడు పశువాంఛను తీర్చుకున్నాడు. తనను కాపాడుకోవడానికి బాలికను కడతేర్చాడు. అమానవీయంగా వ్యవహరించిన నిందితుడు పశ్చాత్తాపం కూడా వ్యక్తం చేయలేదు. అందులో జోక్యం చేసుకోలేం" అని స్పష్టంచేశారు.

**క్రూరత్వం, ప్రవర్తన ఆధారంగా  నిర్ణయం: జస్టిస్ శ్యాం కోశీ**

జస్టిస్ సాంబశివరావునాయుడు తీర్పుతో మరో సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ పి.శ్యాంకోశీ ఏకీభవించారు. ఈ తీర్పునకు తాను మరికొన్ని పేరాలు చేరుస్తానని పేర్కొన్నారు. "హేయమైన నేరాల్లో నిందితులకు ఉరిశిక్ష విధించాలా లేదా అన్నదానిపై సమాజంలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. మరణశిక్ష తప్పదని భావించినప్పుడు జీవితఖైదు విధించాలన్న ప్రతిపాదన ఉంది. జీవితఖైదు సరిపోదని భావించినప్పుడే ఉరిశిక్ష విధించాలని సుప్రీంకోర్టు పదేపదే చెబుతోంది. అత్యంత అరుదైన కేసు అన్నదానికి చట్టప్రకారం నిర్వచనం లేదు. శిక్షను నిర్ధారించే ముందు వాస్తవాలు, పరిస్థితులను బట్టి నిర్ణయం ఉంటుంది. ప్రతి కేసులోనూ అక్కడ క్రూరత్వం, నేరస్తుడి ప్రవర్తన ఆధారంగా ఉంటుంది.ఏర్పాట్లు లేకపోవడం గమనార్హం. గతంలో ముషీరాబాద్ జైలులో అవకాశం ఉండేది. దాన్ని ఆసుపత్రిగా మార్చారు.

# మృత్యు దిబ్బలైన ఊళ్లు

**అక్షరవిజేత  తెలంగాణ బ్యూరో**

**మొదటిపేజీ తరువాత**

వయనాడ్, తిరువనంతపురం: కేరళ జల ప్రళయం అంతులేని విషాదాన్ని మిగిల్చింది. భారీ వర్షాలకు కొండ చరియలు విరిగిపడి ఊళ్లపై పడిన ఘటనలో మృతుల సంఖ్య 167కు చేరింది. ఇంకా 191 మంది ఆచూకీ దొరకడం లేదు. 219 మందికి గాయాలయ్యాయి. చనిపోయిన వారిలో 22 మంది పిల్లలున్నారు. నేలకూలిన భవనాలు, బురద నిండిన వీధులు, నిట్టనిలువునా చీలిపోయిన ప్రాంతాలు, భారీ రాళ్లతో మండక్కై జంక్షన్, చూరాల్‌మల పట్టణం మృత్యు దిబ్బలుగా మారిపోయాయి. ఈ ప్రాంతంలో వ్యాపారానికి, పర్యాటకానికి అత్యంత కీలక ప్రదేశాలు ఆనవాళ్లు కోల్పోయాయి. పైకప్పు కోల్పోయిన భవనాలు, ధ్వంసమైన వాహనాలు, భారీ రాళ్లు, బురదతో గుర్తించలేకుండా మారిపోయాయి. 'మొత్తం కోల్పోయాం. అందరూ దూరమయ్యారు. మాకేమీ మిగల్లేదు' అని ఈ ప్రాంతానికి చెందిన ఓ పెద్దాయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తన కుటుంబ సభ్యులను పోగొట్టుకున్న ఆయన వారి కోసం అన్వేషిస్తున్నారు. ఆయనలాంటివారు చాలా మంది తమవారి కోసం అన్వేషించడం బుధవారం ఈ ప్రాంతంలో కనిపించింది.

166 మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తయింది. వాటిలో 96 మృతదేహాలను గుర్తించి బంధువులకు అప్పగించారు.

మండక్కైలో 450 నుంచి 500 ఇళ్లు ఉండేవి. వాటిలో ప్రస్తుతం కేవలం 34 నుంచి 49 మాత్రమే మిగిలాయి.

మృతదేహాలను గుర్తించి కుటుంబాలకు అప్పగించే పని సాగుతోంది. సహాయక చర్యల్లో డిఫెన్స్ సెక్యూరిటీ కోర్‌కు చెందిన నాలుగు బృందాలు, ఎన్డీఆర్‌ఎఫ్‌కు చెందినవారు పాల్గొంటున్నారు. తాత్కాలిక వంతెనలను నిర్మించి బాధితులను వారు తరలిస్తున్నారు. హెలికాప్టర్లను వినియోగిస్తున్నారు.

కనీవినీ ఎరుగని విషాదం

కేరళలో ఇటువంటి ఉత్పాతాన్ని గతంలో ఎన్నడూ చూడలేదని ముఖ్యమంత్రి పినరయి విజయన్ తెలిపారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. బుధవారం క్యాబినెట్ సమావేశానంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మండక్కై, చూరాల్‌మల ప్రాంతాలు పూర్తిగా విధ్వంసమయ్యాయని వివరించారు. 'రెండు రోజుల సహాయక చర్యల్లో 1,592 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించాం. 219 మందిని ఆసుపత్రుల్లో చేర్చాం. వారిలో 78 మంది చికిత్స పొందుతున్నారు. మిగిలిన వారిని పునరావాస శిబిరాలను తరలించాం' అని ముఖ్యమంత్రి తెలిపారు.

**నేడు రాహుల్, ప్రియాంక రాక**

లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీ కొండ చరియలు విరిగిపడిన ప్రాంతాల్లో గురువారం పర్యటించనున్నారు.

**ఒకే కుటుంబంలో 11 మంది గల్లంతు!**

చూరాల్‌మల పట్టణానికి చెందిన జయన్ సోమవారం రాత్రి నిద్రిస్తున్న సమయంలో ఒక్కసారిగా వరద వస్తున్న శబ్దం వినిపించింది. దీంతో ఆయన ఇంటి నుంచి బయటకు వచ్చారు. అప్పుడే ప్రజలంతా పెద్దగా అరుస్తూ భవనాలపైకి ఎక్కారు. విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. 3.30 గంటల సమయంలో ఆ ఇళ్లన్నీ వరదలో కొట్టుకుపోయాయి. రాళ్లు వచ్చి పడ్డాయి. ఒక్కసారిగా ఆ ప్రాంతమంతా నదిలా మారిపోయింది. ఈ ఘటనలో జయన్ భార్య తరపు 11 మంది కుటుంబ సభ్యులు ఆచూకీ లేకుండా పోయారు.

# టీచర్ల సభకు రండి!



**అక్షరవిజేత  తెలంగాణ బ్యూరో**

**మొదటిపేజీ తరువాత**

రాష్ట్రంలో దాదాపు 30 వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించినందుకు కృతజ్ఞతగా ఆగస్టు 2న నిర్వహించనున్న సభకు హాజరుకావాలని ఉపాధ్యాయ ఐకాస నేతలు బుధవారం సీఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు. జాక్టో, టీటీజాక్, యూఎస్‌పీసీలోని పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు బీరెల్లి కమలాకర్‌రావు, మారెడ్డి అంజిరెడ్డి, కృష్ణుడు, మట్టపల్లి రాధాకృష్ణ, అశోక్‌కుమార్, లింగారెడ్డి, మణిపాల్‌రెడ్డి తదితరులు సీఎంను కలిశారు. వారి వెంట ఆచార్య కోదండరాం కూడా ఉన్నారు. ఉపాధ్యాయ సమస్యలపై తన సలహాదారు వేం నరేందర్‌రెడ్డితో చర్చించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వారికి సూచించారు. తర్వాత నరేందర్‌రెడ్డి, కోదండరాంతో సంఘాల నేతలు వివిధ సమస్యలు, సభ ఏర్పాట్లపై చర్చించారు. అనంతరం ఉపాధ్యాయ సంఘాల నేతలు మాట్లాడుతూ.. పాఠశాలలకు ఉచిత విద్యుత్తు సరఫరా, పరిశుభ్రత కోసం స్వచ్ఛ కార్మికుల నియామకం తదితర అంశాలను సీఎం ఆగస్టు 2న అధికారికంగా ప్రకటించే అవకాశముందన్నారు. బీఈడీ విద్యార్హత ఉన్న వారికి కూడా పదోన్నతి కల్పించాలన్న డిమాండ్‌పై సానుకూల నిర్ణయం రావొచ్చని భావిస్తున్నారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

SUBSCRIBE
ENABLE
NOTIFICATION

విజేత
గురువారం 1 ఆగస్టు 2024
హైదరాబాద్

## కళాశాల చైర్మన్ ను సత్కరించిన టిడిపి ఎస్సీ నాయకులు



అక్షర విజేత, గోపాలపురం

తూర్పుగోదావరి జిల్లా, గోపాలపురం నియోజకవర్గం, దేవరపల్లి మండలం ఎర్నగూడెం గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చైర్మన్ గా ఎన్నికైన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గద్దె వెంకట రామారావు కుమారుడు గద్దె శ్రీనివాసరావు కి గ్రామ ఎస్సీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు మరియు అంబేద్కర్ యూత్ సాలువలతో సత్కరించి దండలు వేసి బొకేలు అందజేసి అభినందనలు తెలియపరిచారు ఇందులో భాగంగా ఎలిపె%శీ% మహేంద్ర కుమార్, బేధంపూడి మహాలక్ష్మి, మొల్ల, దైవ వరప్రసాద్ , మర్రి వెంకటేశు, మర పట్ల పెద్దిలియ, వేదాల భీమేష్, దాయం శ్రీను, మెంటే%శీ% శ్రీను జి సి రాంబాబు, గుదే రమేష్, మరియు కార్యకర్తలు అభినందన కార్యక్రమంలో పాల్గొన్నారు

## రైతుల మేలుకోసమే రైతు రుణమాఫీ! పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి!!






అక్షర విజేత ,శివంపేట.

శివంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో మంగళవారం పి ఎస్ సి ఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీ పత్రాలను రైతులకు పంపిణీ చేశారు. అనంతరం పి ఏ సి ఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం రైతుల మేలుకోసమే రైతురుణమాఫీలను అమలు చేసిందని అన్నారు. అనంతరం డిసిసిబి వైస్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ పై ఎలాంటి సందేహాలు ఉండరాదని అన్నారు. రైతుల రుణమాఫీ విషయంలో ఏమైనా సందేహాలు ఉంటే వ్యవసాయ అధికారులను బ్యాంక్ అధికారులు సంప్రదించాలని రైతులకు సూచించారు. అనంతరం పిఏసిఎస్ ఫీల్డ్ ఆఫీసర్ కృష్ణకర్ మాట్లాడుతూ రుణమాఫీ అయిన రైతులు కొత్తగా రుణాలు పొందే అవకాశం ఉందని ఈఅవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు .

రైతులు మంచి పంటలు పండించుకుంటూ రైతులు వృద్ధి లోకి రావాలనిఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ మధు, పిఏసిఎస్ డైరెక్టర్లు యాద గౌడ్, బలవంత రెడ్డి ,సునీత బిక్షపతి, కుమ్మరి వీరస్వామి, మిగతా డైరెక్టర్లు, మరియు రుణమాఫీ లబ్ధి పొందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దక్కన్ గ్రామీణ బ్యాంకులో ఖాతాదారుల పై నిర్లక్ష్యం

అక్షర విజేత పిట్లం



కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని రాంపూర్ దక్కన్ గ్రామీణ బ్యాంకులో ఖాతాదారులపై బ్యాంక్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనీ మొరపెట్టుకుంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రుణమాఫీలో భాగంగా బ్యాంకులో రుణమాఫీ గురించి వెళ్లిన ఖాతాదారులకు వారిపై బ్యాంకు సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కావున దీనిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## అవినీతి లేని వృత్తి ఉపాధ్యాయ వృత్తి- దేవరపల్లి ఎంపీపీ కేవీకే దుర్గారావు





అక్షర విజేత, గోపాలపురం

దేశంలో అవినీతి లేని వృత్తి ఒక్క ఉపాధ్యాయ వృత్తి అని దేవరపల్లి ఎంపీపీ కేవీకె. దుర్గారావు అన్నారు. దేవరపల్లి అంబటి సత్యనారాయణ రావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న హుస్సే శంకరుడు పదవి విరమణ, అభినందన సభ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు బి శ్రీలక్ష్మి అధ్యక్షతన జరిగింది. కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నా ఎంపీపీ కేవీకే దుర్గారావు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని నాలుగు గోడల మధ్య విద్యార్థులు భవిష్యత్తు తయారు చేసే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని పేర్కొన్నారు. మండల విద్యాశాఖ అధికారి ఎం తిరుమల దాసు మాట్లాడుతూ. విద్యార్థులకు చదువుతూ పాటుగా క్రమశిక్షణ ముఖ్యమని క్రమశిక్షణ ఉంటే చదువు అదే వస్తుందని తల్లిదండ్రులు కూడా తన బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు 37 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో పనిచేసే వృత్తిలోనూ యుటిఎఫ్ సంఘాల్లోనూ కీలక పాత్ర పోషించిన వ్యక్తి శంకరుడు అని అభినందించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు జైకర్ మాట్లాడుతూ. శంకరుడు పదవీ విరమణ పొందిన తమ సంఘానికి విశేషమైన సేవలు అందించారని. అటువంటి వ్యక్తి రేపు ప్రజాజీవనంలో అడుగుపెట్టిన తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. సన్మాన గ్రహీత ఉ స్సే శంకరుడు మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన నా సేవలు ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, యుటిఎఫ్ సంఘాలకు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ డి సువర్ణ రాజు మాట్లాడుతూ తరగతి గదిలో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఒక ఉపాధ్యాయుడికి ఉందని విద్యార్థులకు చదువుతోపాటుగా జీవిత పాఠాలు బోధించి గురుతర బాధ్యత %శ్రీ% ఉపాధ్యాయులదే అని అన్నారు.. అనంతరం సన్మాన గ్రహీత యు శంకరుడు, ఎన్. వి. వి. కుమారి దంపతులను గజమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డి వై ఈ వో, రామన్న దొర, దేవరపల్లి ఎంఈఓ 2 కేఎస్ఆర్ వి వి అప్పారావు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి షరీఫ్, జనరల్ సెక్రెటరీ ఎస్ బాలయ్య, దేవరపల్లి మండలం యుటిఎఫ్ అధ్యక్షుడు లింగం కుంట వెంకట రామారావు, కార్యదర్శి బి నాగేంద్రప్రసాద్, ఎన్డీఏ కూటమి నేతలు కోయిలమూడి చినబాబు, గన్నిమన్ని హరికృష్ణ, సుంకర దుర్గారావు, బల్ల సూరి చక్రం, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పప్పు వెంకట రామారావు, జనసేన గ్రామ అధ్యక్షులు కంబాల సత్తిబాబు, సూరిశెట్టి బాలు, జాజిమొగ్గలా శ్రీనివాసరావు (జె కె) దుగ్గిన లీలా కృష్ణ గంగాధర్, యు శంకరుడు, బాల్య స్నేహితులు, తోటి ఉపాధ్యాయులు, దేవరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, రామారావు, ఫిజికల్ డైరెక్టర్ ఓరుగంటి నాగరాజు, వేముల రాజు, లక్ష్మణ్, తదితర ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు





అక్షర్ విజేత, గోపాలపురం

తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం, తాళ్లపూడి మండలం లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అందిస్తున్న మొక్కలను నాటై కార్యక్రమంలో పాల్గొన్న కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు. తాళ్లపూడి మండలం జిల్ల పరిషత్ఉన్నత పాఠశాల, అన్నగారు పేట గ్రామంలో అల్లూరి సూరన్న ప్రజా పరషత్ ఉన్నత పాఠశాలలో కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ. పర్యావరణ పరిరక్షణకు అందరూ మొక్కలు నాటాలని సూచించారు. పాఠశాలల్లోని క్రీడా ప్రాంగణంలో ఉన్న పిచ్చి మొక్కలు, గడ్డి తొలగించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువస్తానని తెలిపారు. అదే విధంగా పాఠశాలలోని విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలియజేశారు. టాయిలెట్లు శుభ్రం చేయిస్తామన్నారు తల్లికి వందనం పథకం త్వరలోనే అమలు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి విక్రమాదిత్య , కొటారు వెంకట్రావు , వంశీ శేషు శ్రీరామ్మూర్తి , సన్యాసిరావు , దత్తుడు లక్ష్మణ రావు , గణపతి బంగార్రాజు , సత్తిబాబు , గంగరాజు వెంకటేశ్వరరావు తదితర. ఎన్డీఏ కూటమి నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి.

### పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు కూలి రూ:600 ఇవ్వాలి.

### వ్యవసాయ, కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాయికంటి శ్రీనివాస్




అక్షర విజేత,మానకొండూరు:

ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ వేతనాలు, పెరిగిన ధరలకు అనుగుణంగా రోజుకు రూ. 600 కూలీ చెల్లించాలని, వ్యవసాయ, కార్మిక సంఘం ఉపాధ్యక్షులు రాయికంటి శ్రీనివాస్ అన్నారు. మానకొండూరు మండలం, అన్నారం గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో కలిసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర%శీ%లో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతుందని అన్నారు. ఉపాధి హామీ కూలీలకు గత సంవత్సరంలో 6 వారాలు చేసిన డబ్బులు కూడా ఇప్పటికి వరకు కూడా రాకపోవడం శోచనీయం అన్నారు. సంవత్సరం చేసిన పనులలో 3,4 నెలలుగా కూలి డబ్బులు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ కూలీలు ఎండనకా, వాననక పనిచేసిన రోజు కూలి 100 రూపాయలు మించి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ కూలీలకు పనిచేసే చోట టెంటు, నీడ సౌకర్యం కల్పించాలని, మెడికల్ కిట్టు, గడ్డపారలు, పనిముట్లు, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని నిబంధనలో ఉన్న ఎక్కడ కూడా అమలు కావడం లేదని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని అన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని, కావాలనే నిధులు కేటాయించకుండా, ఉపాధి హామీ పనులను నిర్వీర్యం చేస్తూ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేసే కుట్రలుచేస్తుందని అవేదన వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలను రోజురోజు పెంచుతున్నారని, నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, పెరిగిన ధరలతో వ్యవసాయ కూలీలు ఉపాధి హామీ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పిల్లలకు ఫీజులు, హాస్పటల్ చార్జీలు, కట్టుకోలేక, పూట గడవక అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ తరుణంలో జిల్లాలో 3,4 నెలలుగా ఉపాధి కూలీల డబ్బులు బాకాయి పెట్టడం సిగ్గుచేటని అన్నారు. ఉపాధి కూలీలకు పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీ డబ్బులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలు మాట్లాడుతూ.. తీవ్రమైన ఎండలో పనిచేస్తున్న కూలి గిట్టుబాటు కావడం లేదని, నీడ, త్రాగునీటి, సౌకర్యం లేదని ఉదయం, సాయంత్రం పనిచేయాలని అధికారులు వేధిస్తున్నారని, రోజుకు రెండుసార్లు ఫోటోలు తీయాలని నిబంధనలు పెట్టడం మూలంగా ఎండలో పనిచేస్తున్న కూలీలకు వడదెబ్బ తగిలి అనారోగ్యం పాలవుతున్నామని అన్నారు. ఇప్పటికైనా ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కారం చేయాలని లేదంటే తెలంగాణ వ్యవసాయ, కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

## అత్యవసర సమయంలో ఆదుకున్న ఆపన్న హస్తం ( 108 ఆధ్వర్యంలో సుఖ ప్రసవం)



అక్షర విజేత
అదిలాబాద్: గాదిగూడ మండలంలోని అడ్మియన్ గ్రామానికి చెందిన నిండు గర్భిణి కోరేంగా.శ్రీదేవీ %ఖ/శీ% స%శీ%బు పురిటినొప్పులు ఎక్కువ కావడం తో అత్యవసర సేవల నిమిత్తం అదిలాబాద్ రిమ్స్ హాస్పిటల్ కి 108 వాహనంలో తరలిస్తుండగా మార్గమధ్యలో విపరీతమైన నొప్పులు రావడంతో ఆమె సహజ డెలివరీ చేయడం జరిగింది. ఆ తల్లి పండంటి పాప జన్మనిచ్చింది, అనంతరం రిమ్స్ హాస్పిటల్ అదిలాబాద్ తీసుకువెళ్లి అడ్మిట్ చేశారు. ప్రస్తుతం తల్లి,పాప ఆరోగ్యంగా క్షేమంగా ఉన్నట్లు ఈఎంటి, కిలారి సంతోష్ ,పైలట్ ఆత్రం నాందేవ్ తెలిపారు. ఇందుకుగాను కుటుంబ సభ్యులు మరియు హాస్పిటల్స్ సిబ్బంది , తదితరులు108 సిబ్బందిని అభినందించారు.

## బదిలీపై వెళ్తున్న అంగన్వాడీ సూపర్వైజర్ కు సన్మానించిన అంగన్వాడీ టీచర్లు



అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి
కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని గణేష్ మందిర్ లో బదిలీపై వెళ్తున్న అంగన్వాడి సూపర్వైజర్ కొమరవ్వకు బిచ్కుంద మండలంలోని అంగన్వాడి టీచర్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ బిచ్కుంద మండలంలోని అంగన్వాడి కేంద్రాలకు ఎన్నో సేవలు అందించిన సూపర్వైజర్ బదిలీ కావడం ఎంతో బాధాకరమని తెలిపారు.ఎక్కడ ఉద్యోగం చేసిన అంగన్వాడి టీచర్లకు,పిల్లలకు ఎల్లప్పుడూ తన సేవలు అందించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిచ్కుంద అంగన్వాడి టీచర్లు అనసూయ,శారద, ఎల్లారం అంగన్వాడి టీచర్ రాణి, మాన్య పూర్ అంగన్వాడి టీచర్ ప్రేమల, పుల్కల్ అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి, రాజాపూర్ అంగన్వాడి టీచర్,మండల అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రని గూడ గ్రామానికి బీటీ రోడ్ మంజూరు చేస్తాం



అక్షర విజేత షాబాద్:
మండలంలోని మిద్దెమ్ గూడా గ్రామపంచాయతీకి అనుబంధ గ్రామమైన ఎర్రోనుగూడ గ్రామస్తుల పిలుపుమేరకు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్గంటి మధుసూదన్ రెడ్డి ఎర్రోనిగూడ గ్రామాన్ని బుదవారం సందర్శించి ఎన్నికల సందర్భంలో ఇచ్చిన మాట ప్రకారం ఎర్రోని గూడ గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు మెయిన్ రోడ్ నుండి గ్రామానికి వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతల మయం అవడంతో అట్టి రోడ్డు గురించి స్థానిక ఎమ్మెల్యే తో మరియు స్థానిక జిల్లా మంత్రితో మాట్లాడి అతి త్వరలో ఈ యొక్క రోడ్డు పనులు చేపట్టిస్తానని గ్రామస్తులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, మిద్దెగూడ మాజీ సర్పంచ్ సుదర్శన్ ,మాజీ ఉపసర్పంచ్ ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచులు జనార్దన్ రెడ్డి, ఖాజా మియా పటేల్,రవీందర్ నాయక్,మాజీ ఎంపీటీసీలు మల్లేష్,వెంకట్ రెడ్డి, నాయకులు సుభాష్ రెడ్డి, సంజీవరెడ్డి, ప్రభాకర్ రెడ్డి,అత్తిలి శ్రీనివాస్ రెడ్డి, గౌరీశ్వర్, శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, భాల్య నాయక్,చేవెళ్ల స్వామి, వేమారెడ్డి, నరసింహారెడ్డి,మల్రెడ్డి, సత్తిరెడ్డి, సురేందర్ రెడ్డి, వినోద్ రెడ్డి తదితరులు మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## గుడుపల్లిలో 130 మంది రైతులకు రుణమాఫీ

### రైతులను అన్ని విధాలుగా ఆదుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

### గుడుపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ జమీరొద్దీన్, చిగుర్లపల్లి బందయ్య





అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
రైతులను అన్ని విధాలుగా ఆదుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గుడుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ జమీరొద్దీన్ చిగుర్లపల్లి బందయ్య సంయుక్తంగా అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు లక్షలోపు 70 మందికి లక్షన్నరలోపు 60 మందికి ఇప్పటివరకు మొత్తం 130 మంది రైతులకు రుణమాఫీ చేసిందని వారు స్పష్టం చేశారు. బుధవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని గుడుపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ జమీరొద్దీన్ చిగుర్లపల్లి బంధయ్య అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడారు. ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేయనున్నదని వారు ప్రగాఢ విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తున్నదని వారు స్పష్టం చేశారు. హామీలన్నింటినీ అంచలంచెలుగా పూర్తిచేస్తుందని తెలిపారు. రైతు క్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ అన్నదాతను ఏనాడు నిర్లక్ష్యం చేయలేదని గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాములో రైతులను నట్టేట ముంచిందని విమర్శించారు. కెసిఆర్ ప్రభుత్వం ఉత్తర తెలంగాణలో చేపట్టిన అభివృద్ధి పనులు దక్షిణ తెలంగాణలో చేపట్టలేదని ధ్వజమెత్తారు. 6 గ్యారంటీలలో ఇప్పటివరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 500 రూపాయలకు గ్యాస్ సబ్సిడీ 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిందని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని గడువులోపు నెరవేరుస్తుందని అన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయునికి ఘన సన్మానం



అక్షర విజేత ఎర్రుపాలెం:
ఎర్రుపాలెం మండల పరిధిలోని తెల్ల పాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గత పది సంవత్సరాలుగా ఉపాధ్యాయునిగా బాధ్యతలు నిర్వహించి మధిర మండలం బుచ్చిరెడ్డిపాలెంకు బదిలీపై వెళ్లిన వేమిరెడ్డి వెంకటకృష్ణారెడ్డికి బుధవారం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రాణి, ప్రధానోపాధ్యాయులు కంచర్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పది సంవత్సరాలుగా పాఠశాల అభివృద్ధిలో ప్రత్యేక కృషి చేసి అందరి మన్నలను పొందారని, పిల్లలయడల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారితో మమేకమై విద్యాబుద్ధులు నేర్పించారని కొనియాడారు. క్రమశిక్షణ మారుపేరుగా సమయపాలన పాటిస్తూ ఎంతో ఉందాతనంగా తమ విధులను నిర్వహించే వారిని అందరితో స్నేహ స్నేహభావంతో ఉండేవారని ఆయన ప్రశంసించారు.మాజీ సర్పంచ్ పెరుగు రామకృష్ణ మాట్లాడుతూ ఉన్నతమైన లక్షణాలు కలిగిన వ్యక్తి విజ్ఞత గల వ్యక్తిత్వం ఉన్న వెంకట కృష్ణారెడ్డి మా పాఠశాల వీడి వెళ్ళటం ఒకింత బాధగా ఉందన్నారు.మీరు ఎక్కడికి వెళ్ళినా మీ ఆశయాన్ని మరవద్దు అని ఆయన హితవు పలికారు. కార్యక్రమంలో శీలం జనార్దన్ రెడ్డి,మల్లికార్జున రెడ్డి, రామకృష్ణ,చౌడమ్మ, సీతారావమ్మ,కంచం ప్రసాద్, శిరీష,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు

## అంగన్వాడి టీచర్లు సమయపాలన పాటించాలి! ఐసిడిఏస్ సూపర్వైజర్ సంతోష!!



అక్షర విజేత ,శివంపేట.
ఐసిడిఎస్ శివ్వంపేట మండల సూపర్వైజర్ సంతోష మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు సమయపాలన పాటించాలని అన్నారు. ఆగస్టు ఒకటి నుండి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు ఉంటాయని, ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మండలంలోని కొత్తపేటలో శివ్వంపేట సెక్టార్ అంగన్వాడీ టీచర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీల రిపోర్టు తనిఖీ చేశారు. ఆట పాటలతో పిల్లలకు విద్యాబోధన చేయాలని సూచించారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు అన్నారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందజేయాలన్నారు. ప్రతి నెల అంగన్వాడి రిపోర్టులతో పాటు ఆన్లైన్ పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివంపేట సెక్టార్ అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలి

### అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



అక్షర విజేత పటాన్చెరు
శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో నూతన బ్యాంకు శాఖలు ఏర్పాటు కావడం హర్షనీయమని అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని నవ్య కాలనీ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన ఈనాడు బ్యాంకు శాఖను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా ఎదిగిన అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో ప్రజల సౌకర్యార్థం వివిధ బ్యాంకులు తమ శాఖలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు చైర్మన్ గోపీచంద్, సీఈవో తులసి ప్రసాద్, కౌన్సిలర్ కృష్ణ, కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు, యునుస్, సీనియర్ నాయకులు తుమ్మల ప్రభాకర రెడ్డి, చౌటకూరి మహిపాల్ రెడ్డి, దాస్ యాదవ్, తుమ్మల చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి యపాల్ తెలంగాణ రజకుల వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో మడేలమ్మ బోనాల ఘనంగా నిర్వహించారు.



అక్షర విజేత మందమర్రి
గత 25 సంవత్సరాలుగా మడలమ్మ బోనాల జాతర నిర్వహిస్తున్నామని అన్నారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు బుధవారం రోజు మెడలమ్మ బోనాల పండుగ రజాకులు ఎంతో ఘనంగా నిర్వహించారు.భక్తులు మెడలమ్మ తల్లికి బోనం సమర్పించుకుని మొక్కులు తీర్చుకున్నారు.మందమర్రి రజకులు అధిక సంఖ్యలో భక్తులు వచ్చి మెడలమ్మకు మొక్కులు తీర్చుకుంటున్నారు.. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దురిశెట్టి రాములుజిల్లా ఉపాధ్యక్షుడు ముసక చందర్కోశాధికారి జంగపల్లి సంపత్ కమిటీ నెంబర్స్ రాంచందర్, ముక్కర కుమార్,మామిడి రామచందర్, మారం సమ్మయ్య, నాంపల్లి మల్లయ్య, ముస్కా రమేష్, ఇంద్ర రాజు, కళ్ళేపల్లి సుగుణ, మారం సుగుణ తదితరు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ నాయకులు బ్యాగరి నర్సయ్య కుటుంబానికి మనోధైర్యం తెలిపిన సంఘ సేవకులు!

### తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!



అక్షర విజేత ,శివంపేట.
శివంపేట మండల కేంద్రంలోనిగూడూరు గ్రామానికి చెందిన, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు, బ్యాగరి నర్సయ్య, వల తల్లి, అనారోగ్యం కారణం వల్ల, మృతి చెందడం జరిగింది, ఆ విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న, ప్రముఖ సంఘ సేవకులు, తాజా మాజీ జెడ్పిటిసి, పబ్బ మహేష్ గుప్తా, అతని కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో, శివంపేట మండల కేంద్రం తాజా మాజీ సర్పంచ్, పత్రాల శ్రీనివాస్ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్దగాల లక్ష్మీ నరసయ్య, బి నియర్ నాయకులు, బాసంపల్లి రామ గౌడ్, వంజరి కొండల్, పోచ గౌడ్, గూడూరు గ్రామస్తులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
గురువారం 1 ఆగస్టు 2024
హైదరాబాద్

## అన్ని వర్గాలకు న్యాయం చేసిన రాష్ట్ర బడ్జెట్

**రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యం**

**రుణమాఫీ దేశ చరిత్రలోనే చిరస్థాయిగా నిలుస్తుంది**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాజు గౌడ్**

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో అన్ని వర్గాలకు న్యాయం చేసిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాజ గౌడ్ అన్నారు. బుధవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని గంగారం కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాజ్ గౌడ్ అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ, రైతులకు చేసిన రుణమాఫీ దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని ఆయన అన్నారు. దేశంలో రైతులకు ఏ ప్రభుత్వం చేయని రుణమాఫీ ని కాంగ్రెస్ ప్రభుత్వమే చేసిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం తక్కువగా ఉన్నప్పటికి అభివృద్ధికి ఆటంకం కలుగకుండా అన్ని రంగాలను అభివృద్ధిపరిచే విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర బడ్జెట్ ను డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టారని అన్నారు. రాష్ట్ర బడ్జెట్ లో ఎస్సీ, బీసీ, మైనారిటీ అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టారని అన్నారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగా 6 గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలుపరుస్తున్నారని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500లకే గ్యాస్, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పది లక్షల వరకు ఉచిత వైద్యం లాంటివి ప్రస్తుతం అమలు చేస్తున్నారని అన్నారు. మిగతా వాటిని త్వరలో పూర్తి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఘనంగా పొన్నాల వాసుదేవ్ రెడ్డి జన్మదిన వేడుకలు


**ఆశీర్వదించిన పలువురు పత్రిక విలేకరులు, రాజకీయ నాయకులు**




అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

ఆదాబ్ హైదరాబాద్ వికారాబాద్ జిల్లా రిపోర్టర్ పొన్నాల అరుణ్ రెడ్డి కుమారుడైన పొన్నాల వాసుదేవ్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం వికారాబాద్ జిల్లా కోట్ పల్లి మండల పరిధిలోని బుగ్గాపురం గ్రామంలోని డి ఎం ఆర్ ఫంక్షన్ హాల్ లో పొన్నాల వాసుదేవ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు రాజకీయ నాయకులు, పత్రిక విలేకరులు హాజరై వాసుదేవ్ రెడ్డిని ఆశీర్వదించారు.

## రైతు వేదికను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లావ్యవసాయ అధికారి.




అక్షర విజేత కొండమల్లేపల్లి.

కొండమల్లేపల్లి మండలంలోని కోల్మోంతల్ గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి పి శ్రవణ్ కుమార్ రైతు వేదికను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా రైతు విస్తరణ అధికారి చేస్తున్న రైతు బీమా నమోదు ప్రక్రియను పరిశీలించి రైతులందరూ28/6/2024 ముందు వరకు డిజిటల్ సంతకం అయి ఉండి కొత్త పట్టా పాస్ పుస్తకాలు వచ్చిన రైతులందరూ రైతు బీమా నమోదు చేసుకోవాలని రైతు వేదిక వద్ద రైతు వ్యవసాయ విస్తరణ అధికారి అందుబాటులో ఉంటారని సూచించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం 30/7/2024 నాడు రెండవ విడతరుణమాఫీ నిధులు విడుదల చేసినందున రుణమాఫీ అయిన రైతులందరూ పంట రుణాలను రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంట మండల వ్యవసాధికారి యస్ వెంకన్న విస్తరణ అధికారి ఆర్ సర్దార్ ఉన్నారు.

# చిన్నారులను ఆకట్టుకునేలా వాల్ పెయింటింగ్స్ ఉండాలి

## కలెక్టర్ పమేల సత్పతి





అక్షర విజేత,కరీంనగర్:

చిన్నారులను ఆకట్టుకునేలా వాల్ పెయింటింగ్స్ ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. కొత్తపల్లి మండలం చింతకుంట లోని శాంతినగర్ ప్రాథమిక పాఠశాలలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అంగన్వాడి కేంద్రంలో వాల్ పెయింటింగ్స్ ను తిలకించారు. పెయింటింగ్ చాలా చక్కగా ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పాఠశాలల ఆవరణలో ఉన్న అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులను ఆకట్టుకునేలా వాల్ పెయింటింగ్స్ వేయించాలని అధికారులకు సూచించారు. మారిన సిలబస్ దృష్ట్యా ఆట పాటలు, టీచింగ్, లెర్నింగ్ కాన్సెప్ట్ తో వాల్ పెయింటింగ్స్ వేయించాలని పేర్కొన్నారు. మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అంగన్వాడి కేంద్రాల రూపురేఖలు మొత్తం మార్చాలని పేర్కొన్నారు. ఇందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రత్నాపూర్ లో నీటి సమస్యను పరిష్కరించిన అపర భగీరథుడు!

## తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!

అక్షర విజేత ,శివంపేట.

శివంపేట మండల కేంద్రంలోనిరత్నాపూర్ గ్రామంలో కొన్ని రోజుల నుండి నీటి సమస్య ఉందనివిషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకుని, తన సొంత నిధుల నుండి, రత్నాపూర్ గ్రామంలో బుధవారం బోర్ వేయించారు. అనంతరం తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తామాట్లాడుతూ, గత బి.ఆర్.ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కూడా, ప్రతి ఒక్క గ్రామంలో, నా సొంత నిధుల నుండి బోర్లు వేయించానని, తోచినంత సహాయ సహకారాలు అందజేశానని గుర్తు చేశారు. ఇప్పటికైనా నా దగ్గరికి సమస్య ఉందని వచ్చిన వాళ్లకి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందజేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో, తాజా మాజీ సర్పంచ్,



బొగ్గుల యాదగిరి, మాజీ సర్పంచ్ శంకర్, శివంపేట తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, ముత్తగాల లక్ష్మీ నరసయ్య అశోక్ సెట్,రవీందర్ గౌడ్ ,భాస్కర్



చిక్కుడు బాల్లేష్, కుమ్మరి వీరేష్, బొల్లు భాస్కర్, ఓట్ల శ్రీనివాస్, మరియు పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ప్రజా పాలన, అంగన్వాడి, గ్రామపంచాయతీలో చేపడుతున్న భవనాల పురోగతి, ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులు, పారిశుధ్యం తదితర అంశాలపై ఎంపీడీవోలతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా పాలనలో భాగంగా వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాలు పొందేలా చూడాలన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా గ్యాస్ సబ్సిడీ, గృహ జ్యోతి ద్వారా విద్యుత్తు సున్నా బిల్లు కు ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు, లబ్ధి పొందుతున్న సంఖ్య ఎంత అనే వాటిపై దృష్టి సారించి వాటిని లబ్ధిదారులకు పొందలేని పక్షంలో సాకేత సాంకేతిక లోపాలను సరిచేసి వారం రోజుల్లో అర్హులైన వారికి పథకాలు వర్తించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఏవేని సమస్యలు ఉంటే పరిష్కరించేందుకుగాను సిబ్బందికి మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఆగస్టు 20 లోపు అంగన్వాడి లలో చేపడుతున్న మరమ్మత్తులు, పెయింటింగ్ పనులను పూర్తి అయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో నాణ్యమైన ఫ్యాన్లను ఏర్పాటు చేయాలని, అదేవిధంగా వెంటిలేటర్లకు మెస్ (జాలి)లను అమర్చాలని కలెక్టర్ సూచించారు. గ్రామపంచాయతీలలో అసంపూర్తిగా ఉన్న వివిధ భవన నిర్మాణ పనుల వివరాలను సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేపట్టి పూర్తి చేసిన పనుల వివరాలతో పాటు పనులు చేపట్టకు



ముందు, పూర్తి అయిన తర్వాత తీసిన ఫోటోలను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనుల్లో భాగంగా ఎస్సీ, ఎస్టీ భూములను యుద్ధ ప్రాతిపదికన చదును చేసే విధంగా పనులను చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 37 కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వ పాఠశాలల ప్రహరీ గోడ నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలకు కలెక్టర్ సూచించారు. వేసవి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టిన పనులకు సంబంధించి చెల్లింపులపై ఆరా తీశారు. పనులు పూర్తి అయినప్పటికీ చెల్లింపులో జ్యాప్యం ఎందుకని సంబంధిత ఇంజనీర్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పనులు పూర్తయిన వాటికి త్వరితగతిన చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ఇంఛార్జ్ అదనపు కలెక్టర్ సుధీర్, డిఆర్ డిఓ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, సిపిఓ అశోక్ కుమార్, ఇంచార్జ్ డిడబ్ల్యూఓ వెంకటేశ్వరమ్మ, మిషన్ భగీరథ ఇఇ బాబు శ్రీనివాస్, డిఎల్పిఓ లు సంధ్యారాణి, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం రోటరీ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

అక్షర విజేత ఖమ్మం టౌన్ :-

స్థానిక రోటరీనగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మధ్యాహ్నం భోజన పథకాన్ని కలెక్టర్ ముజమ్మిల్ ఖా న్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం నాణ్యత, ఆహార పదార్థాలను పరిశీలించారు. ఆనతరం విద్యార్థినులతో కలిసి కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ భోజనాన్ని ప్రతిరోజు నిర్దేశించిన మెనూ ప్రకారంగా అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లోను ఆనతరం విద్యార్థినులతో కలిసి కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ భోజనాన్ని ప్రతిరోజు నిర్దేశించిన మెనూ ప్రకారంగా అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లోను పిల్లలకు ఇస్తున్న నిత్యావసర వస్తువులైన కోడిగ్రుడ్డు, పప్పు, బియ్యం పాఠశాలల్లోను పిల్లలకు ఇస్తున్న నిత్యావసర వస్తువులైన కోడిగ్రుడ్డు, పప్పు, బియ్యం తదితర వస్తువుల భద్రత విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు.



## టిపిసిసి సీనియర్ నాయకులు ఉప్పల సంతోష్ కుమార్ గుప్తకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు!!



అక్షర విజేత ,శివంపేట.

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర టిపిసిసి సీనియర్ నాయకులు, శివంపేట మండల ప్రముఖ వ్యాపారవేత్త, ఉప్పల సంతోష్ కుమార్ గుప్తా జన్మదినం సందర్భంగా మండల, జిల్లా, రాష్ట్ర ప్రజా ప్రతినిధులు, నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదినంలోభాగంగా మెదక్ జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్ బాయ్, నర్సాపూర్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి శాలువతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మెదక్ జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్ భాయ్ మాట్లాడుతూ ఆ భగవంతుని దయవల్ల నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉప్పల సంతోష్ కుమార్ గుప్తా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు.

## సంక్షేమ హాస్టల్లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలి.

### బీసీ సంక్షేమ శాఖ అధికారి సుబ్బారెడ్డి కి వినతి ఎస్ఎఫ్ఐ డిమాండ్.



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

వనపర్తి జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ వసతి గృహాలు విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సుబ్బారెడ్డి కి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది మాట్లాడుతూ.వనపర్తి జిల్లా వ్యాప్తంగా బీసీ సంక్షేమ వసతి గృహాల విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. నాగవరంలోని రేకులతో ఉన్న బీసీ వసతి గృహం వర్షాకాల ప్రభావంతో కారుతుంది. స్థలము బడ్జెట్ ఉన్న హాస్టల్ నిర్మాణం చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు. అదేవిధంగా పెద్దమందడి హాస్టల్ కు నూతన భవనం నిర్మాణం చేయాలని,జిల్లా కేంద్రంలోని బాలికల జూనియర్ కళాశాల వసతి గృహం లోకి విద్యార్థులను తరలించాలని డిమాండ్ చేశారు.జిల్లా వ్యాప్తంగా వసతి గృహాలలో మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక బయటకి వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. గదులలో ఫ్యాన్లు లేక రాత్రి మొత్తం జాగారం చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. హాస్టల్ వార్డెన్ లు సమయపాలన పాటించాలని,మెనూ అమలు చేయాలన్నారు. తక్షణమే హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని లేనియెడల విద్యార్థులను సమీకరించి ఆందోళన పోరాటాల నిర్వహిస్తామని అన్నారు.

వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరన్న నాయక్,కుమార్ పాల్గొన్నారు.

## పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపు

అక్షర విజేత సంగారెడ్డి:

గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఈరోజు బుధవారం నాడు బోనాల ఊరేగింపు నిర్వహించారు. బసవేశ్వర మందిరంలో మహిళలు బోనాలను ముస్తాబు చేసి పూజలు నిర్వహించి అనంతరం బోనాలను ఊరేగింపుగా గాంధీ చౌక్ మీదుగా దుర్గమ్మ మందిరం వరకు బోనాలను ఊరేగించడం జరిగింది. ఈ ఊరేగింపులో శివసతుల పూనకాలతో పోతురాజుల విన్యాసాలతో యువకులు నృత్యాలతో అంగరంగ వైభవంగా బోనాలను ఊరేగించి అమ్మవారికి సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు గడిల కృష్ణ గౌడ్ పెద్ద గౌడ్ శంకర్పల్లి శ్రీనివాస్ మనోహర్ గౌడ్ శంకర్ గౌడ్ సంఘం సభ్యులు యువకులు మహిళలు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.

## ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం

### -తుంబూరు దయాకర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం.

### -ఆగస్టు 20లోపు ఎన్నికల నిర్వహణ పూర్తి చేయాలని తీర్మానం.



అక్షర విజేత ఖమ్మం టౌన్ :– కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు, పోటీల నిర్వహణ పై ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశము బుధవారం నిర్వహించింది. మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు ఆగస్టు నెల 20వ తేదీ లోపు నిర్వహించాలని తీర్మానించారు. అదేవిధంగా త్వరలోనే మండల, నియోజకవర్గ, జిల్లాస్థాయి కబడ్డీ పోటీల నిర్వహించాలని అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే నిర్వహణ ఏర్పాట్ల పై దృష్టి సారించాలని నిర్ణయించారు. అలాగే రాష్ట్రస్థాయి మహిళల కబడ్డీ పోటీలు కూడా ఖమ్మం వేదికగా నిర్వహించాలని తీర్మానించారు. అసోసియేషన్ బలోపేతం అవ్వడం ద్వారా కబడ్డీ క్రీడను మరింత వెలుగులోకి తీసుకుని రావొచ్చని సభ్యులు నిర్ణయించారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కటికల కృష్ణ ఫర్ బాబు, సామినేని హరిప్రసాద్ , మోతారపు సుధాకర్ , పిచ్చయ్య , మేకల మల్లిబాబు, నాగార్జున రెడ్డి , అయితం రాజు డాక్టర్ సుధాకర్ , ప్రసాద్ రావు, వెల్లంకి స్వామి, మోదుగు మోహన్ రావు, సిహెచ్. సుధాకర్ , వి. సత్యనారాయణ , కె. లాలయ్య మల్లేష్ , చిలకా రాములు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల కల డబల్ బెడ్ రూమ్స్ కోసం నిన్న కలెక్టర్ గారితో మాజీ మంత్రివర్యులు భేటీ.



అక్షర విజేత పెబ్బేర్

నేడు క్షేత్రస్థాయిలో డబల్ బెడ్ రూమ్స్ నిర్మాణాల పరిశీలన. %ూచీ%మాజీ మంత్రి వర్యులు నిరంజన్ రెడ్డి గారు ఈరోజు పెబ్బేరు మండలం పాతపల్లి, గుమ్మడంలలో తన హయాములో మంజూరి చేయించిన పాతపల్లీలో 50, గుమ్మడంలో 100 డబల్ బెడ్ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో గజ్వేల్ తర్వాత కె.సి.ఆర్ గారిని ఒప్పించి అత్యధిక డబల్ బెడ్ రూమ్స్ మంజూరి చేయించినాని అన్నారు

అందులో భాగంగా గుమ్మడం100ఇండ్లకు గత ప్రభుత్వంలో పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేయించి కాంట్రాక్టర్ వెంటపడి పూర్తి చేయించామని చిన్న చిన్న మైనర్ పనులు మిగిలిపోయిన దశలో ఉన్నాయని అదేవిధంగా పాతపల్లి గ్రామములో 50ఇండ్లను నిధులు మంజూరు ఇచ్చి స్లాబ్ వరకు పూర్తి చేసామనికాని నేటి ప్రభుత్వం మంజూరు ఉన్న బిల్లులు విడుదల చేయక అలసత్వం చేయడం వల్ల అవి నిరుపయోగంగా మారాయని అన్నారు.

ఇట్టి విషయాన్ని తాను నిన్న కలెక్టర్ గారితో భేటీ అయి %ఞ్రా.=% (డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు)తో సహా వివరించడం జరిగిందని నిరంజన్ రెడ్డి అన్నారు.కాబట్టి వెంటనే ప్రభుత్వం స్పందించి నియోజకవర్గ వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న బిల్లులు మంజూరు చేసిఅసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్స్ నిర్మాణాలు పూర్తి చేయాలి అని డిమాండ్ చేశారు.

నిరంజన్ రెడ్డి గారి వెంట దిలీప్ రెడ్డి,పాతపల్లీ గోవిందు గ్రామ బి.ఆర్.ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సమీక్ష సమావేశం నిర్వహించిన యుగంధర్ రెడ్డి



అక్షరవిజేత, శ్రీశైలం ప్రాజెక్ట్ :శ్రీశైలం

నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం శ్రీశైలం మండలం ఇంచార్జ్ యుగంధర్ రెడ్డి,పార్టీ కార్యాలయం నందు బూత్ కన్వీనర్లు, ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీశైలం రానున్న సందర్భంగా పార్టీ కార్యక్రమాలు ఎలా నిర్వహించాలో వీరికి వివరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఖాతా రామిరెడ్డి, గుండయ్య, తేజ, నరసింహారెడ్డి, జావిద్, రామసుబ్బారెడ్డి, మల్లీ,సుబ్బారావు, మహిళా కార్యకర్తలు,కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డాక్టర్ బి.కళావతి



అక్షర విజేత : మహబూబాబాద్ ప్రతినిధిబీ

బుధవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖధికారి డాక్టర్ బి కళావతి భాయి ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలను 12 వారాల్లో నమోదు చేయాలని ప్రసవాలన్నీ గవర్నమెంట్ హాస్పిటల్లో జరగాలని రికార్డ్స్ అన్నీ పరిశీలించి రికార్డ్స్ అన్ని అప్డేట్ చేసుకోవాలని ఆదేశించడం జరిగింది. కీటక జనిత వ్యాధులైన మలేరియా,డెంగ్యూ, చికెన్ గున్యా, ఫైలేరియా, వ్యాధులు రాకుండా ఉండాలంటే ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే నిర్వహించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని సూచించడం జరిగింది. అదేవిధంగా గోపాల్ పూర్ అంగన్వాడి సెంటర్ ను రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమము (ఆర్ బి ఎస్ కే) టీం గోపాల్ పురం హైస్కూల్ లో విద్యార్థిని పవిత్ర, వయస్సు 14 సంవత్సరాలు తండ్రి పపెయ్య కాంజినెంటల్ హార్ట్ డిసీస్ కేసును గుర్తించడం జరిగింది. పిల్లలకు పౌష్టికాహారం అందించాలని పర్సనల్ హైజిన్ గురించి అవగాహన కల్పించాలని చేతులు శుభ్రపరుచుకునే విధంగా అవగాహన కల్పించాలని కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని టాయిలెట్స్ శుభ్రంగా ఉంచుకోవాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐ సి డి పి హెచ్ ఎన్ ఓ మంగమ్మ, ఆర్ బి ఎస్ కే టీం వైద్యాధికారులు డాక్టర్ సాయి లక్ష్మి, ఫార్మసిస్ట్ మరియు ఆరోగ్య కార్యకర్త, అంగన్వాడి టీచర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచడంతో పాటు 24 గంటలు సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.బుధవారం ఉదయం వనపర్తి జిల్లా మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న మౌలిక సదుపాయాలు, వైద్య సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు.చిన్న పిల్లల వార్డు, ప్రసూతి వార్డు, శస్త్ర చికిత్సల వార్డు, ఎస్ ఎన్.సి. యు వార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో ఉన్న బెడ్ల వివరాలు, వివిధ రకాలైన రిజిస్టర్లను పరిశీలించారు. రోజుకు ఎన్ని ఒ.పి లు నమోదు అవుతున్నాయి. ప్రసవాలు ఎన్ని, ఇతర ఆసుపత్రులకు రేఫర్ చేసిన రిజిస్టరును పరిశీలించారు 24 గంటలు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలసి, ప్రైవేటుకు కాకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు అధికంగా జరిపించే విధంగా కృషి చేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ఆర్.యం.ఒడా. బంగారయ్య, గైనకాలజిస్ట్ డిపార్ట్మెంట్ హెడ్ డా. అరుణ కుమారి, వైద్య సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## కొమురవెల్లి మండల బిజేపీ నూతనమండల ప్రధాన కార్యదర్శి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ల నియామకం

అక్షర విజేత, కొమురవెల్లి: కొమురవెల్లి మండల కేంద్రంలో సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణి సారధ్యంలో బుధవారం రోజున కొమురవెల్లి నూతన మండల ప్రధాన కార్యదర్శిగా పుట్ట కనకయ్య తపస్పల్లి, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీగా పబ్బోజు రాజు కొమురవెల్లి లకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బూరుగోజు నాగరాజు పాల్గొని, కొమురవెల్లి స్థానిక సంస్థల్లో ఎన్నికలలో అన్ని గ్రామాలలో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి లు గెలుపే లక్ష్యంగా పెట్టుకొని పనిచేయాలని తోకల ఉమారాణి మార్గదర్శనం చేశారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
గురువారం 1 ఆగస్టు 2024
హైదరాబాద్



## కొమరవెల్లి దేవస్థానం కొనుగోలు చేసే వస్తువుల బిల్లులలో అవకతవకలు



అక్షర విజేత, కొమురవెల్లి: ఈ సంవత్సరం మే నెల 3వ తారీకు రోజున దేవస్థానం కు 4 గోద్రేజ్ హెయిర్ కూలర్స్ ని కొనుగోలు చేశారు. కొనుగోలు చేసిన వాటిలో కంపెనీ ధరలు ఒక రేటు ధర వుంటే అక్రమంగా అధికంగా ఇష్టానుసారంగా విల్లకు నచ్చిన రేటుకు కొనుగోలు చేసి దేవాలయ ఆదాయాన్ని గండి కొట్టారు మరి ఒక హెయిర్ కూలర్ అసలు ధర వచ్చేసి 9 వేల 8 వందలు రూపాయలు గా మార్కెట్ రేట్ లో ఉంది. దేవస్థానం వాళ్ళు మాత్రం కొనుగోలు చేసిన ఒక కూలర్ ధర 12 వేల 8 వందల రూపాయలకు కొనుగోలు చేశారు దాదాపు ఒక కూలర్ కి 3 వేల రూపాయలు ఎక్కువ రేట్ కి కొన్నారు. ఇలా మొత్తం కూలర్ లకి మార్కెట్ రేట్ కంటే 12 వేల రూపాయలు దేవస్థానం ఆదాయాన్ని కొల్లగొట్టారు. మరి ఇంత నిర్లక్ష్యమా దేవస్థానం తీసుకునే వస్తువులు తక్కువగా మార్కెట్ రేట్ కంటే ఏ షాప్ లో తక్కువ ఉంటే హా రేట్ కి కొనాల్సిన దేవస్థానం వాళ్ళు ఇలా ఇష్టం వచ్చినట్టు వాళ్లకు నచ్చిన రేట్ కి కూలర్ లు కొన్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కొమురవెల్లి దేవస్థాన ఎఇఒ బుద్ధి శ్రీనివాస్ కి కొమురవెల్లి యువకులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

## వైభవంగా గంగాలమ్మ తల్లి ఊరేగింపు

### కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు



అక్షర విజేత, గోపాలపురం
తూర్పుగోదావరి జిల్లా, గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం.యర్నగూడెంలో గ్రామ దేవత బాట గంగాలమ్మతల్లి ఊరేగింపుకార్యక్రమం బుధవారం నిర్వహించారు గ్రామస్తులంతా దైవ కార్యక్రమంలో పాల్గొని తల్లి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో గోపాలపురంశానసభ్యులు మద్దిపాటి వెంకటరాజు యువ పారిశ్రామికవేత్త పెన్మత్స సుబ్బరాజు, తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారుఅమ్మవారి ప్రతిరూపమైన గరగలను ఊరేగింపులో ప్రతి ఇంటా అమ్మవారి ఆశీస్సులను అందుకొన్నారుఅమ్మవారి పుట్టింటి వారైన బొల్లిన వారి ఆడపడుచు మెట్టింటివారు ఉండవల్లి వారు పాన్పు ఏర్పాటు చేశారు

## సిరా మిక్ ఫ్యాక్టరీని సందర్శించిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు




అక్షర విజేత, గోపాలపురం, ఏలూరు జిల్లా, ఉంగుటూరు నియోజకవర్గం భీమడోలు మండలం అంబర్ పేట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న లిక్సిల్ సిరామిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆహ్వానం మేరకు ఫ్యాక్టరీని బుధవారంనాడు .సందర్శించి, సిరామిక్, వస్తువుల తయారీ, విధానాన్ని పరిశీలించిన గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు మరియు మండల నాయకులు ఆయన వెంట ఉన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు శ్రీశైలం పర్యటన భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ.






అక్షరవిజేత, శ్రీశైలం :
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం శ్రీశైలంలో పర్యటించనున్నారు ఈ సందర్భంగా పోలీస్ అధికారులు ఇబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ వారు ముఖ్యమంత్రి పర్యటించే ప్రదేశాలను స్వయంగా పర్యటించి తెలుసుకోవలసిన భద్రత చర్యలు గురించి సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ముఖ్యమంత్రి వారు శ్రీశైలం చేరుకున్నప్పటి నుండి తిరిగి వెళ్లే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సుమారు 1100 మంది పోలీస్ అధికారులు వారి సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగింది. ముఖ్యమంత్రి పర్యటించే ప్రదేశాలను 11 సెక్టర్లుగా విభజించడం జరిగింది. ప్రతి సెక్టార్ కు ఇన్స్పెక్టర్ స్థాయి అధికారిని ఆపై డి.ఎస్.పి స్థాయి అధికారులు నియమించడం జరిగింది.సున్నిపెంట హెలిపాడ్ నుండి టెంపుల్ వరకు మరియు హెలిపాడ్ నుండి పవర్ ప్రాజెక్ట్ డ్యాం వరకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా సుమారు 180 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేస్తూ ఒక డీఎస్పీ స్థాయి అధికారితో పాటు ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులను నియమించడం జరిగింది. పి.డి టీం కు డిఎస్పి స్తాయి అధికారిని నియమించి డిఎఫ్ఎండి, హెచ్ఎఫ్ఎండి, లు మరియు ఇతర పూర్తి పరికరాలతో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది. హెలిప్యాడ్ నుండి శ్రీశైలం ముఖద్వారం, హఠకేశ్వరం, సాక్షిగణపతి, నందిసర్కిల్, విఐపి అతిథి గృహ పరిసర ప్రాంతాలు, కొత్తపేట సుండిపెంట స్విచ్ యాడ్ లింగాల గట్టు మరియు ఆనకట్ట మొదలగు ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగింది.గ్రేహౌండ్స్ మరియు స్పెషల్ పార్టీ బలగాలతో శ్రీశైలం అడవులన్నింటిని జల్లెడ పట్టడం జరిగింది.

## విశ్వబ్రాహ్మణుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక.






అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా, కోటనందూరు మండలంలో శ్రీ కామాక్షి మండల విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం మాజీ ప్రెసిడెంట్ ప్రస్తుత జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షుడు ముదపాక రమణ అధ్యక్షతన ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడిగా రామోజు సంతోష్, ఉపాధ్యక్షుడిగా కొమ్మోజు గణేశ్వరరావు, సెక్రటరీగా వేమవరపు సూర్యనారాయణమూర్తి, కోశాధికారిగా తుంపాల నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా నెల్లిపూడి సూర్యనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా సంఘ ఉపాధ్యక్షుడు రమణ ప్రకటించారు. ఈ కమిటీని గౌరవ అధ్యక్షులు వేమవరపు భీమేశ్వరరావు, గుంటపల్లి నాగేశ్వరరావు, మునాసల శంకర్, సకినేపల్లి లోవరాజు, రామోజు శ్రీను ఆమోదించారు. ఈ సందర్భంగా ముదుపాక రమణ మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రతి విశ్వబ్రాహ్మణ కుటుంబ సంక్షేమం కోసం పాటుపడి సంఘాన్ని ముందుకు నడిపించాలని నూతన కార్యవర్గానికి తెలియజేస్తూ, మారుతున్న కాలాన్ని బట్టి సాంకేతికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వ సహకరించి కార్పొరేషన్ ఏర్పాటు చేసి నైపుణ్య శిక్షణ ఇప్పించి పని కల్పించాలని గత ప్రభుత్వంలో మా విశ్వబ్రాహ్మణులకు ఎటువంటి సహాయము లేదని, ఈ నూతన ప్రభుత్వం అయినా మా సమస్యలను గుర్తించి నూతన సాంకేతిక పరికరాలు అందించి పని కల్పించి ఆదుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.

నూతనంగా ఎన్నికైన సంతోష్ మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి ఈ పదవిని కట్టబెట్టిన నా తోటి విశ్వబ్రాహ్మణులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ సంఘంలో ఉన్న ప్రతి కుటుంబ సంక్షేమం కోసం పాటుపడతానని, సంఘ అభివృద్ధి కొరకు నేను చేయబోయే కార్యక్రమాల్లో అందరి సహకారం అవసరమని, త్వరలో మన సంఘానికి సంబంధించిన కమ్యూనిటీ హాల్ పూర్తి చేసి, ప్రారంభానికి ప్రతి ఒక్కరు సహకరించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న విశ్వబ్రాహ్మణులందరూ పాల్గొన్నారు.

## మార్కెట్ ను సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.
వనపర్తి జిల్లా కోట్ల రూపాయలు వెచ్చించి అన్ని సదుపాయాలతో నిర్మించిన ఆధునిక సమీకృత మార్కెట్, వే సైడ్ మార్కెట్ భవనాలను ఉపయోగంలోకి తెచ్చేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు.బుధవారం ఉదయం పెబ్బేరు రోడ్డులో 1.6 ఎకరాల స్థలంలో రూ. 2.80 కోట్ల వ్యయంతో నిర్మించిన ఆధునిక వే సైడ్ మార్కెట్ ను అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి పరిశీలించారు. 78 షాపుల తో పాటు మరుగుదొడ్లు, క్యాంటీన్, తాగు నీరు, ఫ్యాన్ లు, పిల్లలు ఆదుకునేందుకు ఆట స్థలం వంటి సకల సదుపాయాలతో నిర్మించిన వే సైడ్ మార్కెట్ ను సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ శాఖ అధికారి, మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. హెూల్ సేల్ కూరగాయలు అమ్మే వ్యాపారులు, రైతులు స్వయంగా పండించిన కూరగాయలు, పళ్ళు అమ్ముకునే వారికి ఈ వే సైడ్ మార్కెట్ లో ఉచితంగా షాపులు కేటాయించాలని సూచించారు. ఇక నుండి వనపర్తి పట్టణంలో రోడ్డు పక్కన హోల్ సెల్ కూరగాయలు అమ్మడానికి వీలు లేదని, కూరగాయలు అమ్మే సంఘాల వారితో మాట్లాడి వే సైడ్ మార్కెట్ కు తరలించాలని చెప్పారు. వాచ్ మెన్ తో పాటు, ఎప్పటికప్పుడు పరిసరాలు శుభ్రం చేసేందుకు లేబర్ ను పెట్టాల్సిందిగా మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు. అనంతరం పట్టణంలో రూ. 19.50 కోట్ల వ్యయంతో 2.4 ఎకరాల స్థలంలో అత్యాధునికమైన పద్ధతిలో నిర్మించిన సమీకృత మార్కెట్ భవనాన్ని సందర్శించారు. కూరగాయలు, పళ్ళు రిటైల్ గా అమ్మే వ్యాపారులకు ఈ షాపులు ఉచితంగా కేటాయించాలని అధికారులను ఆదేశించారు. మటన్, చికెన్ వ్యాపారస్తులు బయట అమ్ముకోకుండ సమీకృత మార్కెట్ లో అన్ని సదుపాయాలతో నిర్మించిన షాపులను కేటాయించాలని సూచించారు. అదేవిధంగా దాదాపు 81 షాపులు ఉన్నాయని వాటిని మార్కెట్ విలువ ఆధారంగా ఆయా వ్యాపారాలు చేసుకునేందుకు షాపులు అగ్రిమెంట్ చేసుకొని కేటాయించాలని ఆదేశించారు. అదేవిధంగా సూపర్ మార్కెట్ ఏర్పాటుకు చాలా అనువైన సదుపాయాలు ఉన్నందున ఆసక్తి ఉన్న సూపర్ మార్కెట్ వ్యాపారులకు రెంటల్ బెస్ అగ్రిమెంట్ చేసుకొని ఇవ్వాల్సిందిగా సూచించారు.కూరగాయలు అమ్మే వ్యాపారులు, పళ్ళు అమ్మే వారు, రోడ్డు పై వ్యాపారాలు చేసే వారితో మాట్లాడి వారికి అవసరమైన షాపులు కేటాయించి సమీకృత మార్కెట్ ను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. సురవరం సాహితీ కళాభవన్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ అందులో అవసరమైన ఫర్నిచర్, ఇతర సదుపాయాల ఏర్పాటుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా మార్కెటింగ్ అధికారి స్వరన్ సింగ్,మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీర్ మల్లయ్య, ఇతర అధికారులు, సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

# మోడల్ స్కూల్ హాస్టల్ లో సౌకర్యాల కొరత

**100 నుండి 30 కి తగ్గిపోయిన హాస్టల్ విద్యార్థులు**

**విద్యార్థుల ఇబ్బందులు పట్టించుకోని అధికారులు**

**అధికారులకు ఫిర్యాదు చేశాం మోడల్ స్కూల్ హాస్టల్ ఇంఛార్జి శైలజ మేడం**

అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధిబీ

మోడల్ స్కూల్ లకు సంబంధించిన బాలికల హాస్టల్ లో నిర్వహణ బాధ్యతను బాలిక విద్యాసంస్థల ప్రత్యేక అధికారులకు అప్పగించినప్పటికీ ఆ నిర్వాహకులు హాస్టల్ లో ఎలాంటి వసతులు లేకుండా ఉండటం వలన విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని వారి తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం గుర్తురు గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్ లోనే నిర్వహణ చేపట్టి గత కొద్ది రోజులు గడిచిన హాస్టల్ లో 100కు పైగా ఉన్న విద్యార్థులకు 30 మంది విద్యార్థులు జాయిన్ అవ్వడం చర్చనీయాంశంగా మారింది. గత సంవత్సరం కాలం నుంచి అంతంత మాత్రంగానే నిర్వహణ జరుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇవేకాకుండా భోజనంలో కూడా పురుగులు రావడం, మరియు బూజు పట్టిన కూరగాయలు వండ్డి పెడుతున్నారు అని అన్నారు. అదే విధంగా  మిషన్ భగీరథ  వాటర్ లో కూడా పురుగులు వస్తున్నాయని వాటర్ సదుపాయం బాగాలేదని అన్నారు. మరియు రూం లలో కరెంట్ సరిగ్గా లేదని బల్బు లు వెలగడం లేదని, ఫ్యాన్ లు తిరగడం లేదని స్టాప్ బిల్స్ కూడా రావడం లేదని చెప్పుకొచ్చారు. మరియు పడుకోవడానికి బెడ్స్ కూడా లేకపోవడం వలన పడుకోవాలంటేనే భయమేసే విధంగా  ఉన్నాయని హాస్టల్ లోకి పాములు దూరుతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు, స్కూల్ సిబ్బంది చెప్పుకొచ్చారు. అదేవిధంగా హాస్టల్లో ఉండే విద్యార్థులకు ఆరోగ్యపరమైన సమస్యలపై జాగ్రత్త వహించే ఏఎన్ఎం కూడా గతంలో పనిచేస్తుండడంతో తాను జాబ్ చేయలేనని రిజైన్ లెటర్ రాసి ఇవ్వడం జరిగిందని తెలిపారు. కానీ హాస్టల్లో ఇంతవరకు ఏఎన్ఎం ను పెట్టిన దాఖలాలు లేవు. అప్పటినుండి ఇప్పటివరకు




హాస్టల్లో ఏఎన్ఎం లేకపోవడం వలన ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. సంవత్సరం గడిచినా కూడా విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా హాస్టల్లో ఏఎన్ఎం ను, వంట మనుషులను మరియు మౌలిక వసతులు కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.

**అధికారులకు ఫిర్యాదు చేశాం**

మోడల్ స్కూల్ కి సంబంధించిన బాలికల హాస్టల్లో నిర్వహణ కస్తూర్బా విద్యాలయ అధికారులకు అప్పగించారు. గత ఏడు సంవత్సరాలుగా మోడల్ స్కూల్ నడుస్తున్న కూడా ఇలాంటి ఆవరోదాలు ఎదుర్కోలేదు. ప్రస్తుత హాస్టల్ లో వంట మనుషులు లేరు, ఒక వాచ్ మేన్ ఉండి 30 మంది పిల్లలకు వండి పెడుతుంది. ఈ విషయంపై పై అధికారులకు తెలియజేశాం. కానీ ఇప్పటివరకు వారి నుండి ఎలాంటి స్పందన వచ్చిన దాఖలాలు లేవు అని మోడల్ స్కూల్ ఇంచార్జ్ శైలజ మేడం తెలిపారు.

# వీఆర్ఏ ల క్రమబద్ధీకరణలో ఆర్డీవో అవకతవకలకు పాల్పడ్డడని ఆరోపణలు

**ఇచ్చిన మాట ఒకటి... చేసిన పని ఒకటి**

**తొర్రూర్ ఆర్డీవో నిర్వాహకం**

**లబోదిబోమ్మంటున్న భాధితులు**

అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధిబీ

కారుణ్య నియామకాల పేరుతో వారసత్వ బంధాలకు త్రిలోదకాలు ఇచ్చి వారిని మోసం చేశాడని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తే. ఈ అంశంపై మీడియా ప్రతినిధులు ఆర్డిఓ ని వివరణ కోరగా మీడియా ప్రతినిధుల పట్ల అనుచితంగా వ్యవహరించడం గమనర్హం.బాధితులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం గుర్తురు గ్రామం మరియు పత్తేపురం గ్రామంలో తాతల తండ్రుల నాటినుండి వారసత్వంగా వస్తున్న విఆర్ఏల నియామకాలు  ఒక వ్యక్తికే పట్టాదారు పేరుతో  పర్మినెంట్ చేసి వారసత్వంగా ఉన్న మిగతా వారికి అన్యాయం చేశాడని బాధితులు ఆరోపిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా వారసత్వంగా వాటాల వారీగా ఉండేదని వారు చెప్పుకొచ్చారు. గత కొద్ది రోజుల క్రితం 9- 8-2023 ఉదయం 10: 30 నిమిషాలకు వీఆర్ఏ నియమాకాలలో వారసుల మధ్య అభ్యంతరాలు ఉన్నవారు విచారణకు హాజరుకావాలని ఆర్డిఓ కార్యాలయం నుండి నోటీసు జారీ చేసినప్పటికీ వారసులమైన మేము ఆర్డీవో ముందు హాజరై మాకు ఉన్న అభ్యంతరాలు వ్యక్తం చేస్తే మీ ఉన్న వి అర్ ఏ ఉద్యోగం పోతుందని బెదిరించి ఒక వ్యక్తిపై రిజిస్ట్రేషన్ చేసుకుని మళ్లీ మీరు యధావిధిగా పని చేసుకోవచ్చని ఆర్డిఓ మమ్మల్ని మభ్యపెట్టి సంవత్సరం గడుస్తున్నా కూడా రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తి నెలసరి జీతాన్ని




వాడుకుంటూ మిగతా వారికి అన్యాయం చేస్తున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్థానిక ఆర్డిఓను కలిసి మా గోడు వెళ్ళబుచుకుంటే నాకు ఎలాంటి సంబంధం లేదంటూ ఎమ్మార్వో కే తెలుసు అంటూ సమాధానం చెబుతూ, మా విషయాన్ని పక్కదారి పట్టిస్తూ మమ్మల్ని బెదిరింపులకు గురి చేస్తున్నాడని బాధితులు పేర్కొన్నారు. మాకు న్యాయం జరగకపోతే ఆత్మహత్య శరణ్యమని బాధితులు చెప్పుకోవడం విశేషం. కారుణ్య నియమాకల పేరుతో మా వారసుల మధ్య అభ్యంతరాలను పరిష్కరించకుండా ఆర్డిఓ ఏకపక్ష ధోరణితో ఒకే వ్యక్తినీ క్రమబార్ధికరించి మాకు అన్యాయం చేసిన ఆర్డీవో పై జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టి వీఆర్ఏల క్రమబద్ధీకరణలో అవకతోకలకు పాల్పడ్డ ఆర్డీవో పై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

**ఆర్డిఓ ని కలిసిన గూర్తురు పత్తేపురం గ్రామాల బాధితులు**

షేక్ షరీఫ్, చేట్టబోయిన రామచంద్రు, సంతోష్, వెంకటయ్య, సంపత్, నిజాం, హుస్సేన్, జాని, సైదా, మోహినుద్దీన్, ఖాసిం లు ఉన్నారు.

# విద్యార్థులు సెల్ఫోన్ వినియోగానికి దూరంగా ఉండాలి...ధన్వాడ ఎస్సై రమేష్

అక్షర విజేత/ మరికల్/ ధన్వాడ .

జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ఆదేశాల మేరకు బుధవారం ఉదయం ధన్వాడ మండలం కేంద్రంలోని గర్ల్స్ హైస్కూల్లో ధన్వాడ ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందం సభ్యులు విద్యార్థినులకు పలు సామాజిక అంశాలపై మాటల ద్వారా పాటల ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ధన్వాడ ఎస్సై రమేష్ మాట్లాడుతూ... విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలని చదువుకునే సమయంలో సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని సెల్ ఫోన్ వినియోగం వల్ల సమయం వృధా అవుతుంది మరియు రీల్స్ చేసుకుంటూ చూసుకుంటూ సమయం వృధా అవుతుందని, అలాగే అమ్మాయిల ఫోటోలను మార్ఫింగ్ చేసి వేధింపులకు గురి చేయడం జరుగుతుందని తెలిపారు. కావున విద్యార్థినులు సెల్ఫోన్ వినియోగానికి దూరంగా ఉండాలని సూచించారు. అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరాలకు గురైతే  1930 సమాచారం ఇవ్వాలని ప్రతి ఒక్కరూ ఈ టోల్ ఫ్రీ నెంబరు గుర్తు పెట్టుకోవాలని సూచించారు. ఎవరైనా ఆకతాయిలు వేధిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని లేదా డయల్ 100 కు సమాచారం ఇస్తే  ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కట్టిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా కొత్త వ్యక్తులు తినుబండారాలు ఇస్తే తీసుకోరాదని విద్యార్థులు ఇంటికి వెళ్లే సమయంలో కొత్త వ్యక్తులు ఎవరైనా లిఫ్ట్ ఇస్త రా అంటే వెళ్లరాదని అందరితో కలిసి సేఫ్టీ గా బస్సులోనే ప్రయాణం చేయాలని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం





సభ్యులు సురేందర్ గౌడ్, శేఖర్, లింగన్న, కళ్యాణి, రూక్యనాయక్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని డ్రైవర్ మూర్తి

అక్షర విజేత కొండపా



తిమ్మారెడ్డిపల్లి శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలోలారీని ఢీ కొట్టిన కారు వ్యక్తి మృతి చెందాడు. ముందు వెళ్తున్న కారు సడన్ బ్రేక్ వేయడంతో లారి వెనకాలే ఉన్న కారు వెనుకవైపు ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి శివారులో బుధవారం జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మేడ్చల్ జిల్లా కీసర నాగారం గ్రామానికి చెందిన గుడ్ల చంద్రశేఖర్ 58 కరీంనగర్ లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. తన సొంత కారులో మంగళవారం కరీంనగర్ వెళ్లి తిరిగి బుధవారం ఉదయం హైదరాబాదుకు వెళుతుండగా తిమ్మారెడ్డిపల్లి శివారులో ముందుగా అతివేగంగా వెళుతున్న లారీ సడన్ బ్రేక్ వేయగా వెనుకనే ఉన్న ఆయన కారు కంట్రోల్ కాక లారీకి ఢీకొట్టుకుంది దాంతో ఆయన ఛాతికు స్టీరింగ్ గుద్దడంతో తీవ్ర గాయాల గురై అక్కడి కక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

# ధన్వాడ మండలం కార్గో పార్సిల్ సేవలు ప్రారంభం :

# -టీజీఎస్ ఆర్టీసీ లాజిస్టిక్ కే రాజకుమార్.




అక్షర విజేత/ మరికల్/ ధన్వాడ.

టీజీఎస్ ఆర్టీసీ కార్గో సేవలు సద్వినియోగం చేసుకోవాలని టిజిఎస్ ఆర్టీసీ లాజిస్టిక్ కే రాజకుమార్ తెలిపారు. ధన్వాడ మండల కేంద్రంలోని యన్ యన్ నాయుడు అండ్ సన్స్ మీ సేవ కేంద్రం నందు లాజిస్టిక్ కార్గో సేవలను టీజీఎస్ఆర్టిసి లాజిస్టిక్ రాజ్ కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తక్కువ సమయంలో గమ్య స్థానాలకు పార్సెల్ డెలివరీ చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు . కార్గో సేవలు తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక మహారాష్ట్రలోని అన్ని జిల్లాల్లో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. పార్సిల్ మధ్యాహ్నం 12 గంటల లోపు పికప్ పెడితే  రాత్రి 9 గంటల సమయం వరకు చేరుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎం ఈసెల్, రవికుమార్ డిఎంఈ ఆపరేషన్ నీరటి నరసింహనాయుడు ముదిరాజ్. చీరాల కొండారెడ్డి.భోగం బాలయ్య.శ్రీనివాస్ గౌడ్ జుట్ల.నీరటి నారాయణ.సంద బాల నరసింహులు.టప్ప ఆంజనేయులు.నీరటి ఆంజనేయులు.సూర్యకాంత్ ఉప్పు తిరుపతయ్య. ఆంజనేయులు గౌడ్. వెంకటేష్ గౌడ్. నిర్వాహకుడు నీరటి శ్రీనివాస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆగష్టు 6న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధిబీ



మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రం లో ఎం ఎస్ ఎఫ్  ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మారపు శ్రీకాంత్ అదేశాలనుసారం ఎస్సి వర్గీకరణ కోసం వంగపల్లి అన్న చలో ఢిల్లీ ఆగస్ట్ 6 వ తేదీన దీక్షా పిలుపు నేపథ్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. అంబేద్కర్ సెంటర్ నందు తొర్రూరు డివిజన్ ఎం ఎస్ ఎఫ్ కన్వీనర్ మంగళపల్లి నాగరాజు ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాలనుండి తెలుగు నేల మీద పోరాటం జరుగుతుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మూడుసార్లు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఒకసారి ఏకగ్రీవ తీర్మానం సాధించుకున్నాము. భారతీయ జనతా పార్టీ మొన్నటికి మొన్న అసెంబ్లీ ఎన్నికల ముందు మోడీ  మాదిగల సభకు వచ్చి వర్గీకరణ కోసం నేను కట్టుబడి అని చెప్పి ఓట్లు అయిపోగానే పార్లమెంట్లో వర్గీకరణ బిల్లు పెట్టకుండా కమిటీ వేసి చేతులు దులుపుకున్నారు.ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలలో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో దళిత ప్రజా సంఘాల నాయకులు మంగళపల్లి సుధాకర్, ప్రతాప్,వెంకన్న,యాకయ్య,మధు,దయాకర్,బ్రహ్మయ్య, శ్రీకాంత్, నాగరాజు, సతీష్,త్యాగరాజ్, భరత్, విద్యాకర్ తదితరులు పాల్గొన్నారు



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
గురువారం 1 ఆగస్టు 2024
హైదరాబాద్

## పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపు



అక్షర విజేత సంగారెడ్డి: గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఈరోజు బుధవారం నాడు బోనాల ఊరేగింపు నిర్వహించారు. బసవేశ్వర మందిరంలో మహిళలు బోనాలను ముస్తాబు చేసి పూజలు నిర్వహించి అనంతరం బోనాలను ఊరేగింపుగా గాంధీ చౌక్ మీదుగా దుర్గమ్మ మందిరం వరకు బోనాలను ఊరేగించడం జరిగింది. ఈ ఊరేగింపులో శివసతుల పూనకాలతో పోతురాజుల విన్యాసాలతో యువకులు నృత్యాలతో అంగరంగ వైభవంగా బోనాలను ఊరేగించి అమ్మవారికి సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు గడిల కృష్ణ గౌడ్ పెద్ద గౌడ్ శంకర్పల్లి శ్రీనివాస్ మనోహర్ గౌడ్ శంకర్ గౌడ్ సంఘం సభ్యులు యువకులు మహిళలు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఘనంగా నిర్వహించాలి ఆదివాసీ నాయకుడు గేడం శ్రీధర్



అక్షరవిజేత,జైనూర్ : ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఘనంగా నిర్వహించాలని ఆదివాసి సంఘాలు పిలుపునిచ్చారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఆగస్టు 9న రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సెలవు దినంగా ప్రకటించి ఆదివాసి అస్తిత్వాన్ని కాపాడే విధంగా చొరవ చూపాలని అన్నారు. అలాగే ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఆదివాసి గూడెలంతా కదిలి ఆదివాసులంతా ఐక్యత ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు అనంతరం మన ఏజెన్సీ ప్రాంతంలోని చట్టాలు జీవోలు నిర్వీర్యం అయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయని ఈ మేరకు ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి మన ఆదివాసి ఐక్యతను చాటి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు.

## మార్షల్ ఆర్ట్స్‌లో గోల్డ్ మెడల్స్. నితిన్య శ్రీ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు. సన్మానం



అక్షర విజేత .రామాయంపేట
మార్షల్ ఆర్ట్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నితిన్య శ్రీ ని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఘనంగా సన్మానించారు.మెదక్ పట్టణానికి చెందిన నీతన్య శ్రీ మార్షల్ ఆర్ట్స్ లో గోల్డ్ మెడల్స్ సాధించింది. ఈరోజు హైదరాబాద్లోని మైనంపల్లి హనుమంతరావు నివాసంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. రాబోవు రోజుల్లో తనకు అండగా ఉంటానని, మైనపల్లి హనుమంతరావు చైతన్య శ్రీ కి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి చౌదరి సుప్రభాత్ రావు, అధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్, విప్లవ కుమార్ అశోక్ గుప్త తదితరులు మైనపల్లి హనుమంతరావు చైతన్య శ్రీ కి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి చౌదరి సుప్రభాత్ రావు, అధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్, విప్లవ కుమార్ అశోక్ గుప్త తదితరులు పాల్గొన్నారు

# పడి కేసిన పారిశుధ్యం

## అయ్యవారిపేట పంచాయతీలో ఎక్కడి చెత్త అక్కడే



అక్షర విజేత వాజే డు
ములుగు జిల్లా వాజేడు మండలంఅయ్యా వారిపేట గ్రామపంచాయతీలో పారిశుధ్యం పడకేసిన ఘటన చోటుచేసుకుంది పంచాయతీలోని ప్రతి వీధిలో ఎక్కడి చెత్త అక్కడే బాధ్యత లేని విధంగా పారేసి బాధ్యతలు లేని విధంగా రోడ్లపై పారేసిన పంచాయతీ ప్రజలు బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్న పంచాయతీ సిబ్బంది గ్రామంలో ఏ వీధి చూసిన నరికేసిన చెట్టు కొమ్మలు చెత్త తాటి ముంజలు ఆకులు వీధి వీధినా దర్శనమిస్తున్నాయి ఆ చెత్తలో దోమలు గుడ్డు పెట్టి కుటుంబంలో విద్యమిస్తున్నాయి కొన్ని వీధులలో పెద్ద రైతులు ఉన్నచోట కాలువకు వరద నీటి కాలువకు అడ్డం వేసిన తూరాల వలన రోడ్డుకు కింది వైపు ఉన్న కుటుంబాలు వరద నీటి ప్రవాహంలో గృహాలు కొట్టుకపోయే ప్రమాదం ఉందని పంచాయతీ సెక్రెటరీకి ఎన్నిసార్లు చెప్పినా పెడచెవునా పెడుతున్నాడు ప్రభుత్వం నుండి నిధులు రావడం లేదు బుకాయిస్తున్నాడు పై తగు చర్యలు తీసుకోవాలని మురుగునీటి కాలువలు గాని విషయంలో చెత్తా చదరం విషయంలో సత్వరంగా స్పందించి పంచాయతీ ప్రజల అనారోగ్యానికి గురికాకముందే తగు చర్యలు తీసుకోవాలని పశువులని పెంచుకుంటున్న రైతులు రోడ్లపై కట్టేస్తున్నారు దాని వలన వరదనీటి కాలువ ద్వారా పేడ దుర్గంధం ఎదగలుగుతుంది పంచాయతీలోని టాక్టర్ యజమానులు తమ టాక్టర్స్ గోర్రు ప్లవ్వు లాంటి పనిముట్లు పెట్టడం వలన బాటసారిలకు వాహనదారుదారులకు ఇబ్బందులు గురి చేస్తున్నారు ఇట్టి విషయాన్ని పంచాయతీ అధికారులు పరిగణంలోకి తీసుకొని రోడ్డుమీద ఉన్న పని వ్యవసాయ పనిముట్లు ట్రాలీలు రైతుల తమ తమ గృహ సముదాయాలలో నిలిపి ఉంచుకోవాలని ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీలో వైద్య సిబ్బంది వెంటనే దోమల మందు పిచికారి చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని పంచాయతీ ప్రజలు కోరుతున్నారు

## పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుడు మానయ్యకు ఘన సన్మానం

## 42 సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు విద్యా బోధన





అక్షర విజేత పటాన్చెరు
సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం చెట్లపోతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘీక ఉపాధ్యాయులుగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన బి మానయ్యని ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు.42 సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు అలుపెరుగని కృషితో ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి సిద్దిపేట,వావిలాల, సోమక్కపేట,చెట్లపోతారం పాఠశాల విద్యార్థులకు విద్యాబోధన చేసి ఉద్యోగ విరమణ పొందారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి జెమిని,గడ్డపోతారం పంచాయతీ మాజీ సర్పంచ్ ప్రకాశం చారి, పిఆర్టియు నాయకులు గుండు లక్ష్మణ్, మానయ్య పాల్గొని ప్రసంగించారు.సామాజిక చైతన్యం సోషల్ బోధన ద్వారా మాత్రమే తెలుస్తుందని ఉపాధ్యాయుని నిర్విరామ కృషికి వారి వద్ద నేర్చుకున్న విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉండడమే అందుకు ప్రత్యక్ష ఉదాహరణ అని తాజా మాజీ సర్పంచ్ ప్రకాశ్ చారి అన్నారు.సర్వీసు మొత్తంలో అత్యంత తక్కువ సెలవులు ఉపయోగించిన ఉపాధ్యాయుడిగా అందరి మన్ననలు పొందిన వ్యక్తి అని ప్రత్యేకంగా ప్రశంసించారు.ఉన్నత విద్యా సేవ అంటే చిట్ట చివరి క్షణం వరకు తరగతి గదిలో బోధన చేయడమే ఆ విషయంలో 100 శాతం విజయం సాధించారని సభ లో వక్తలు కొనియాడారు. పాఠశాలలో అందరికంటే ముందు వచ్చి ఎక్కువ సమయం విద్యార్థులతోనే గడిపి వరకే అనేక రకాలుగా సేవాలదిం చారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి, విజయ్ కుమార్, పౌలీనా, మంగీలాల్, అరుణ్ జ్యోతి, పద్మావతి, శ్రీకిషన్,ప్రసాద్,వివిధ ఉపాధ్యాయ సంఘాల

## నిబంధనలు లేని రుణమాఫీని ఏకకాలంలో అమలు చేసి రైతులను ఆదుకోవాలి



అక్షర విజేత, మోర్తాడ్ : రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ ఇవ్వాలని, అధికారంలోకి వచ్చే ముందు రేవంత్ రెడ్డి ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని చెప్పి మాట తప్పారని బిజెపి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మోర్తాడ్ మండల రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ సత్యనారాయణకు బుధవారం వినతి పత్రం అందజేశారు. మోర్తాడ్ మండల బిజెపి కిషన్ మోర్చా జె.డి గంగారెడ్డి, జిల్లా కిషన్ మోర్చా కార్యదర్శి ఏలేటి సాయన్న ఆధ్వర్యంలో, మండల బిజెపి పార్టీ అధ్యక్షులు పుప్పల నరేష్, మండల కిసాన్ మోర్చా, కిషన్ మోర్చా నాయకులు, బిజెపి పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ కేవలం లక్ష రూపాయలు మాత్రమే అది కూడా కొందరు రైతులకు మాత్రమేరుణమాఫీ చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటని వారన్నారు,కావున వెంటనే ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీని, ఎటువంటి నిబంధన లులేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలని, అదేవిధంగా రైతు భరోసా పథకం కింద ఏడాదికి 15,000 రూపాయలు రైతులకు అందించాలని, రైతు బీమా సైతం అమలు చేయాలని, రైతులకు సబ్సిడీ కింద, ఎరువులు ,విత్తనాలు, డ్రిప్ పరికరాలు, అందించాలన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పుప్పాల నరేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు జైడి గంగారెడ్డి, కిషన్ మోర్చా జిల్లా కార్యదర్శి ఏలేటి సాయన్న, బిజెపి మండల ఉపాధ్యక్షులు కుంట శ్రీనివాస్, కిసాన్ మోర్చా నాయకులు కస్పా రాజేశ్వర్ రాజారెడ్డి కొమ్ములశేఖర్ బావల చిన్న నరసయ్య గోపిడి ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

## ఇక్కడ తింటే ఆరోగ్యానికి హానికరం ప్రాణతకం?అపరిశుభ్రంగా కిచెన్ చట్నీలో పురుగులు

**ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీల్లో విస్తుపోయే నిజాలు**

అక్షర విజేత పటాన్చెరు
రాఘవేంద్ర టిఫిన్స్ లో తినడం ఆరోగ్యానికి హానికరం, ప్రాణాంతకమా అంటే మంగళవారం జరిగిన సంఘటన చూసినవారు నిజమే అంటున్నారు మంగళవారం ఉదయం రాఘవేంద్ర టిఫిన్స్ లో వడ పార్సిల్ తీసుకుని ఇంటికివెళ్లిన వ్యక్తి కుటుంబ సభ్యులతో కలిసి టిఫిన్ చేద్దామని టిఫిన్ పార్సిల్ విప్పగా అందులో పురుగులు దర్శనమిచ్చాయి, ఆ పార్సిల్ పట్టుకొని నేరుగా రాఘవేంద్ర టిఫిన్స్ కు చేరుకొని కౌంటర్లో ఉన్న వ్యక్తికి జరిగిన విషయాన్ని తెలియజేయగా చాలా దురుసుగా ప్రవర్తిస్తూ సమాధానం చెప్పాడని కొనుగోలు చేసిన వ్యక్తి తెలిపాడు అనంతరం అతడు చేసిన ఫిర్యాదు మేరకు ఫుడ్ సేఫ్టీ అధికారులు మంగళవారం సాయంత్రం రాఘవేంద్ర టిఫిన్స్ లో తనిఖీలు నిర్వహించారు అపరిశుభ్రంగా ఉన్న కిచెన్ చూసి నిర్వాహకులపై ఫుడ్ సేఫ్టీ అధికారులు మండిపడ్డారు నిలువ చేసిన పదార్థాలను వంటకాలను ల్యాబ్ టెస్టుల నిమిత్తం ప్యాక్ చేసి సీలు వేసి తీసుకెళ్లారు సేకరించిన శాంపిల్స్ పరిశీలించిన తర్వాత వచ్చిన రిపోర్టు పరిశీలించిన అనంతరం ఫుడ్ సేఫ్టీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని హోటల్ పరిశీలనకు వచ్చిన ఫుడ్ సేఫ్టీ ఫ్లయింగ్ స్క్వాడ్ హైదరాబాదుకు చెందిన అధికారిని తెలిపారు. ప్రజా ఆరోగ్యాల విషయంలో అపరిశుభ్రంగా వ్యవహరిస్తున్న హోటల్ యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఇలాంటి పరిణామాలు జరిగినప్పుడు హోటల్ సీజ్ చేసి



మరోసారి హోటల్ నడపకుండా లైసెన్సు రద్దు చేయాలని స్థానికుల డిమాండ్ చేశారు.

## కన్మనూర్ గ్రామంలో సివిల్ రైట్స్ డే. పౌరహకుల దినోత్సవం.



అక్షర విజేత/మరికల్/ ధన్వాడ, పేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో బుధవారం కన్మనూరు గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామంలో గ్రామ సభ నిర్వహించడం జరిగినది. ఇట్టి గ్రామసభలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ దండు శ్రీశైలం, హెడ్ కానిస్టేబుల్, వీఆర్ఏలు గ్రామస్తులు పాల్గొనడం జరిగినది ఇట్టి గ్రామసభలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో గల హెూటలలో రెండు గ్లాసుల పద్ధతి పెట్టరాదని కులం మతం పేరుతో ఒకరినొకరు దూషించుకోరాదని గుడిలోనికి ప్రతి ఒక్కరిని ఆహ్వానించాలని గ్రామంలో ప్రతి ఒక్కరు సమన్వయంతో కలిసిమెలిసి ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమం లో కన్మనూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై పోలీసుల దాడి



అక్షర విజేత కొండపాక

పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి సంఘటన కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామ శివారులొ మంగళవారం రాత్రి జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. తిమ్మారెడ్డిపల్లి శివారులో కొంతమంది పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు కుకునూరుపల్లి పోలీసులతో కలిసి దాడి చేశారు. తిమ్మారెడ్డిపల్లికి చెందిన కోల స్వామి, లెంకల రవి, వడ్డీ మల్లేశం కొండపాక కు చెందిన మహేష్ పేకాట ఆడుతుండగా రైడ్ చేసి వారి వద్ద నుంచి రూ 20,500, ఒక మొబైల్ ఫోన్ మూడు మోటర్ సైకిల్లు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సివిల్ రైట్ డే



అక్షర విజేత పిట్లం

కామారెడ్డి జిల్లా పిట్ట మండలంలో ని రాంపూర్ గ్రామంలో బుధవారము నాడు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సివిల్ రైట్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల హక్కుల కొరకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కుల గురించి దళితులకు నిర్వహించిన కార్యక్రమంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లింబాద్రి మరియు రెవిన్యూ డిపార్ట్మెంట్ గిరిదవారి కులకర్ణి మరియు మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి ఎంపిటిసి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఎం.పీ. ఈటెల రాజేందర్ కు వినతి పత్రం అందజేసిన ముంబై తెలంగాణ బహుజన ఫోరం నాయకులు...

### . . . రైళ్ల రాకపోకల పై పునరుద్ధరించాలని విన్నపం...



అక్షర విజేత, మోర్తాడ్ : పేద ప్రజా ప్రయోజనాల ప్రయాణాల సౌకర్యార్థం రీత్యా రైళ్ళను పునః ప్రారంభించాలని, కేంద్ర రైల్వే మంత్రికి సిఫార్సు చేయాలని, ముంబై తెలంగాణ బహుజన ఫోరం ఆధ్వర్యంలో ముంబైకర్లు బుధవారం డిల్లీలో ఎం.పీ ఈటెల రాజేందర్ను కల్సి వినతి పత్రం అందజేశారు. ఆ వినతిపత్రంలో వివరాలు ఈ విధంగా ఉన్నాయి.అందులో నిజమాబాద్, కరీంనగర్, సి.ఎస్.టి.ఎంల మధ్య నడిచే ఎక్స్ప్రెస్ రైలు నం: 01067/8 ను పునర్ ప్రారంభించాలని, ఉమ్మడి అదిలాబాద్ వలసజీవుల కోసం ఆనంద్వాన్ ఎక్స్ప్రెస్ రైలు నం: 22127/8 ఎల్.టీ.టీ ముంబై వరకు తిరిగి ప్రారంభించాలని, అజంతా ఎక్స్ప్రెస్ రైలు నం: 17063/4 ను ముంబై సి.ఎస్.ఎం.టీ వరకు పొడిగించాలని, పన్వెల్ ఎక్స్ప్రెస్ రైలు నం: 17613/4 కరీంనగర్ వరకు, రాజ్యరాణి ఎక్స్ప్రెస్ రైలును కరీంనగర్ వరకు పొడిగించి రైళ్లను గుణ పున% ప్రారంభించి పేద ప్రజలకు, మరియు వ్యాపారుల రాకపోకలకు రైళ్ల సౌకర్యాలు పున ప్రారంభించాలని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు, కాగ,నిజామాబాద్, ఆర్మూర్, మోర్తాడ్, మెట్పల్లి, కోరుట్ల, లింగంపేట్, జగిత్యాల్, గంగాధర రైల్వే స్టేషన్లో వద్ద హాల్ట్ లు ఏర్పాట్లు చేయాలని ముంబై తెలంగాణ బహుజన ఫోరం (ఎంటీబిఎఫ్) వినతి పత్రంలో పేర్కొన్నారు. దీంతో ఎం.పీ.ఈటెల రాజేందర్ సానుకూలంగా స్పందించి, రేపు రైల్వే బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారని, తమ నివేదికను రైల్వే మంత్రికి అందజేస్తానని, అంతేకాకుండా తెలంగాణ కు చెందిన ఎం.పీలు, అందరం కలిసి తమ వంతు వచ్చేస్తామని ఎం.పీ. రాజేందర్ సానుకూలంగా స్పందించి ప్రతినిధుల బృందానికి తెలియజేశారు. ఈ భేటీలో ఎం.టీ.బి.ఎఫ్. ముంబై కన్వీనర్ శివరాజ్ బోల్లె, డి.ఎల్ మాలజీ, జర్నలిస్టులైన అంగూళి మాలజీ, మామిడి రాజు, మూల్ నివాసి మాలజీ, తదితరులు పాల్గొన్నారు.

## రాయలం లో జనసేన క్రియాశీల సభ్యత్వలు 500 నమోదు...

### అభినందనలు తెలిపిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్....




లిఅక్షరవిజేత,భీమవరం : జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేనపార్టీ నాలుగో విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగంగా రాయలం గ్రామం లో జనసేన నాయకులు కూన శ్రీనివాస్ (గ్యాస్ శ్రీను) ఆధ్వ ర్యంలో జనసేన క్రియాశీలక సభ్యత్వలు 500 అవడం పట్ల గ్రామ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు .క్రియాశీల సభ్యత్వ లు 500 చేరిన ఏకైక గ్రామం గా రాయలం గ్రామం అవడం అనేది గొప్ప విషయం ఇటువంటి వినూత్న కార్యక్ర మంలో కీలక పాత్ర వహించిన జనసేన వాలంటీర్ కునా శ్రీని వాసరావు కు టిడిపి జనసేన గ్రామ నాయకులు మరియు జన సైనికులు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపు కున్నారు ఈ కార్యక్రమం లో పత్తి .హర్ష వర్ధన్, కూన.శ్రీని వాసరావు, వీరమల్లు .శ్రీను, మెల్ల.ప్రవీణ్, ఎర్రం శెట్టి. శివకృష్ణ విజయ ప్రవల్లిక ధారా బత్తుల నాగ శ్రీనివాస్. కనక రాజు ,సతీష్ ,గూసిడి. సూరిబాబు ,తోట.నాగు, తోట శ్రీని వాస్ ,చిన్నమిల్లి. ప్రతిభ భాస్కర్ రావు,శంకు.సుబ్రహ్మ ణ్యం, కాటూరి.శివ శంకర్ , పూర్ణిమ జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్రూమ్స్ నిర్మాణాలను పరిశీలించిన మాజీ మంత్రి



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి. నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్స్ కోసం కలెక్టర్ తో మాజీ మంత్రి మంగళవారం భేటీ అనంతరం బుధవారం క్షేత్రస్థాయిలో డబల్ బెడ్ రూమ్స్ నిర్మాణాల మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పరిశీలించారు పాతపల్లి,గుమ్మడంలలో తన హయాములో మంజూరు చేయించిన పాతపల్లీలో 50,గుమ్మడంలో 100 డబల్ బెడ్ ఇండ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో గజ్వేల్ తర్వాత కె.సి.ఆర్ ని ఒప్పించి అత్యధిక డబల్ బెడ్ రూమ్స్ మంజూరు చేయించిన అన్నారు. అందులో భాగంగా గుమ్మడం 100ఇండ్లకు గత ప్రభుత్వంలో పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేయించి కాంట్రాక్టర్ వెంటపడి పూర్తి చేయించామని చిన్న చిన్న మైనర్ పనులు మిగిలిపోయిన దశలో ఉన్నాయని అదేవిధంగా పాతపల్లి గ్రామములో 50ఇండ్లను నిధులు మంజూరు ఇచ్చి స్లాబ్ వరకు పూర్తి చేసామనికాని నేటి ప్రభుత్వం మంజూరు ఉన్న బిల్లులు విడుదల చేయక అలసత్వం చేయడం వల్ల అవి నిరుపయోగంగా మారాయని అన్నారు.ఇట్టి విషయాన్ని తాను కలెక్టర్ తో భేటీ అయి డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట తో సహా వివరించడం జరిగిందని నిరంజన్ రెడ్డి అన్నారు.కాబట్టి వెంటనే ప్రభుత్వం స్పందించి నియోజకవర్గ వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న బిల్లులు మంజూరు చేసి అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్స్ నిర్మాణాలు పూర్తి చేయాలి అని డిమాండ్ చేశారు. నిరంజన్ రెడ్డి వెంట దిలీప్ రెడ్డి,పాతపల్లీ గోవిందు గ్రామ బి.ఆర్.ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్య బోధన పట్ల సామర్థ్యాన్ని పెంపొందించే విధంగా విద్య బోధన చేయాలి



అక్షర విజేత, మోర్తాడ్ : నిజాంబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన బాల్కొండ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల ఎం.ఈ.ఓ. బట్టు రాజేశ్వర్ ఆధ్వర్యంలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశం ఆయా గ్రామాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ కాంప్లెక్స్ సమావేశంలో రాష్ట్ర రిసోర్స్ పర్సన్ గణపురం దేవేందర్, జిల్లా రిసోర్స్ పర్సన్ నాగుల రాజేందర్ గౌడ్, బాల్కొండ ఎం.ఈ.ఓ. పట్టు రాజేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబోధన చేయడమే కాకుండా, విద్యార్థులు బోధించిన అంశాలను దారలంగా, చదివి విషయాన్ని అవగాహన చేసుకునేలా విద్యాబోధన చేస్తూ విద్యార్థులను, ఉన్నత స్థాయిలో రాణించేలా విద్యా విద్యా బోధన చేయాలన్నారు. నవంబర్ మాసంలో జరిగే నేషనల్ అచీవ్మెంట్ సర్వేకు విద్యార్థులను విద్యా బోధన అన్ని భాష పరంగా రాణించేలా తీర్చిదిద్దాలన్నారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ కార్యదర్శి శ్రీ లక్ష్మి, బాల్కొండ, ఆర్మూర్, ముప్కాల్ ,మెండోర, ఆలూరు, మండలాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాం ప్రభు, సౌడ రవి, వివేకవర్ధన్, హారతి, అహల్య, బోచ్ కర్ శ్రీనివాస్, సి.ఆర్పి.లు, తదితరులు పాల్గొన్నారు.

## పాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తిథి భోజనం పథకం



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని పాలెం గ్రామ ఉన్నత పాఠశాలలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేసిన శిక్ష సప్తహ కార్యక్రమంలో భాగంగా తిథి భోజన పథకాన్ని విద్యార్థులకు అదే పాలెం గ్రామానికి చెందిన రైతు యువ నాయకులు కుంట శ్రీనివాస్ దాతగా ముందుకు వచ్చి విద్యార్థులకు పౌష్టిక ఆహార వంటకాలతో పాటు, అరటి పండ్లు సైతం అందించి విద్యార్థులకు తిథి భోజన కార్యక్రమానికి మరింతమంది ముందుకు వచ్చేలా మొట్టమొదటిసారిగా యువ రైతు నాయకులు ఉంటా శ్రీనివాస్ ముందుకు రావడం పట్ల ఉపాధ్యాయుల బృందం హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేణుగోపాలరావు, ఉపాధ్యాయుల బృందం, విద్యా కమిటీ చైర్మన్ శేఖర్, యువ రైతు నాయకులు కుంట శ్రీనివాస్, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## దక్కన్ గ్రామీణ బ్యాంకులో ఖాతాదారుల పై నిర్లక్ష్యం



అక్షర విజేత పిట్లం

కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని రాంపూర్ దక్కన్ గ్రామీణ బ్యాంకులో ఖాతాదారులపై బ్యాంక్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనీ మొరపెట్టుకుంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రుణమాఫీలో భాగంగా బ్యాంకులో రుణమాఫీ గురించి వెళ్లిన ఖాతాదారులకు వారిపై బ్యాంకు సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కావున దీనిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## డివైడర్ను ఢీకొన్న బైకు వ్యక్తి మృతి



అక్షర విజేత కొండపాక
మండలం రాజీవ్ రహదారిపై బుధవారం జరిగిన రెండు వేరు వేరు రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రాయపోల్ మండలంఎల్ కల్ గ్రామానికి చెందిన తొర్రి దర్శన్ తన మోటార్ సైకిల్ పై సొంత పని మీద మంగళవారం సిద్దిపేటకు వెళ్లి రాత్రికి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో చిన్న కిస్టాపూర్ స్టేజి వద్ద మోటార్ సైకిల్ అదుపుతప్పి డివైడర్ కి ఢీకొట్టింది. దాంతో ఆయన కింద పడి తీవ్ర గాయాలు గురయ్యాడు. వెంటనే గజ్వేల్ ఆస్పత్రికి తరలించారు పరిస్థితి విషమంగా ఉండడంతో గాంధీ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

## సైబర్ నేరగాలతో అప్రమత్తంగా ఉండాలి



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గంలోని మండల కేంద్రమైన బాల్కొండ మండలం కేంద్రంలో గల జమ మస్జిద్ వద్ద బాల్కొండ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలోసైబర్ నేరగలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా యువకులను ఉద్దేశించిహెడ్ కానిస్టేబుల్ జయవంతరావు మాట్లాడుతూ యువకులు మత్తు పదార్థాలతో దూరంగా ఉండాలని, సెల్ ఫోన్లో సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను టార్గెట్ చేస్తూ మాయ మాటలు చెప్పి మీ ఖాతాల నుండి డబ్బులు మాయం చేస్తున్నారని, ఇటువంటి రాంగ్ కాల్స్ వస్తే ఎవరు కూడా లిఫ్ట్ చేయవద్దని హెడ్ కానిస్టేబుల్ విజయవంతరావు అవగాహన కల్పించారు, ఎస్ . బి. ఐ. నంబర్ నుండి ఎక్కువ శాతం ఫోన్లు వస్తున్నాయని, అటువంటి నెంబర్లను గుర్తించి అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు సూచించారు. ఉన్నత చదువుల కోసం విద్యార్థులు వేరే ప్రాంతాలకు వెళ్లిన వారిని టార్గెట్ చేస్తూ, వారి తల్లిదండ్రులకు ఫోన్లు చేసి మీ కొడుకు గంజాయి లో పట్టుబడ్డదని బెదిరించి, డబ్బులను వసూలు చేస్తున్నారని,అటువంటి ఫోన్లో వచ్చిన వెంటనే అప్రమత్తంగా ఉండాలని లేదా పోలీసులకు ఫోన్ చేయాలని హెడ్ కానిస్టేబుల్ సూచించారు., గ్రామంలో ఎవరైనా అమాయకంగా గాని, తన వ్యక్తులు గాని సంచరిస్తే గుర్తించి పోలీసులకు సమాచారం అందించాలన్నారు, ఈ కార్యక్రమంలో మసీద్ కాలనీవాసులు, యువకులు, కానిస్టేబుళ్లు సదానంద్, ప్రశాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైలను అభినందించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



అక్షర విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి: రెండు రోజుల్లోనే నగదు నగలు రికవరీ చేసిన ఎస్సైలను అభినందించిన కాకినాడ జిల్లా ఎస్ పి విక్రాంత్ పాటిల్.ప్రత్తిపాడు లో జరిగిన వైద్య ఉద్యోగి ఇంట్లో అపహరణకు గురైన నగలు నగదు ను పోలీస్ సిబ్బంది సహకారంతో దొంగలను పట్టుకున్నఏలేశ్వరం ఎస్సై సతీష్ కుమార్ ప్రత్తిపాడు ఎస్ఐ పవన్ కుమార్,రౌతులపూడి ఎస్ ఐ వెంకటేష్ లను కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అభినందించి ప్రశంస పత్రం మరియు రివార్డు అందజేశారు.

## అవినీతి అక్రమాలు, భూ కబ్జాలు, పైరవీలు, పెత్తనాలు పాల్పడింది బి.ఆర్.ఎస్. నాయకులే

అక్షర విజేత, మోర్తాడ్ : అక్రమ ఇసుక రవాణా, అక్రమ మొరం, గంజాయి రవాణా, కొనుగోలు, విక్రయాలు, భూ కబ్జాలు, అధికారులపై పెత్తనాలు, ప్రోత్సహించింది భీంగల్ మండలంలో బి.ఆర్.ఎస్. నాయకులు, కార్యకర్తలు అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని భీంగల్ మండల కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. బుధవారం బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన భీంగల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భీంగల్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోదిరే స్వామి, మండల కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ కాంగ్రెస్ నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, మాజీ ప్రభుత్వ విప్ బాల్కొండ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్, బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పై భీంగల్ మండల, గ్రామ బి.ఆర్.ఎస్. నాయకులు అవినీతి అసత్యపు ఆరోపణలు చేయడం తగదని వారన్నారు.అవినీతి అక్రమాల కు జిల్లా, నియోజకవర్గ, మాజీ ప్రజా ప్రతినిధులు గాని, భీంగల్ మండల,గ్రామ, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాని ,కార్యకర్తలు గాని, ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడడం లేదని వారన్నారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీ.ఎం.రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న 6 గ్యారంటీలపథకాలపై భీమ్గల్ మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు ప్రతి ఒక్కరికి లబ్ధి పథకాలను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అసత్యపు ఆరోపణలు, తప్పుడు ధర్నాకార్యక్రమాలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తే, ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. మరోసారి టిఆర్ఎస్ పార్టీ



నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తే , చూస్తూ ఊరుకోమని ప్రజలచే గుణపాఠం చెప్పిస్తామని మండల కాంగ్రెస్ నాయకులు బి ఆర్ ఎస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే తమ సీఎం చేస్తున్న పథకాలను ప్రతి ఒక్కరికి అందించేలా పాల్పడాలని, ఇకనైనా మారకపోతే, వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్ష హెూదా కూడా లభించదని భీంగల్ మండల కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో భీంగల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జే.జే. నరసయ్య, జిల్లా కార్యదర్శి కుంటరమేష్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ రాజశ్రీ మల్లెల లక్ష్మణ్, ఎస్సీ ,సెల్, మండల అధ్యక్షులు అనంతరావు, రాజేష్, నారాయణ, సాదుల్లా, మీరాజ్, శ్యామ్ రాజ్, రంజిత్, నవీన్ ,దానిష్ శ్రీను, నవీన్, నవీదు, ప్రవీణ్, దిసన్, సేవాలాల్, ఆకాష్, చంద్రం, జుబేర్, అజార్, పలువురు కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నిత్యం అరెస్టులు ఏమిటి - అరెస్టుల పద్ధతి మానుకోవాలి

**చలో హైదరాబాద్ పోకుండా రోజు అరెస్టులు**

**ఎన్నికల ముందు చెప్పింది ఏమిటి చేస్తుంది ఏమిటి**

**రాష్ట్ర ప్రభుత్వంపై సిఐటియు నేత కే రాజయ్య ఫైర్**



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి: ఈరోజు పటాన్చెరు పోలీస్ స్టేషన్లో సివిల్ సప్లై కార్మికులను అరెస్టు చేసినందున, కార్మికుల దగ్గరికి వెళ్లి సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య వారితో మాట్లాడారు.ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో నిత్యం అరెస్టులు చేయడం ఏమిటి అని ఆయన ఫైర్ అయ్యారు. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా లేకుండా పోతుందని, వెంటనే అరెస్టుల పద్ధతిని కాంగ్రెస్ ప్రభుత్వం మానుకోవాలని ఆయన దియ్యా బట్టారు.ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా సివిల్ సప్లై హమాలీ కార్మికులను, మధ్యాహ్న భోజన కార్మికులను, మెడికల్ ఉద్యోగులను రకరకాల వారిని అనేక చోట్ల అరెస్టు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో పటాన్చెరు, సంగారెడ్డి, సదాశివ్పేట్ అనేక చోట్ల కూడా పోలీసు ముందస్తు అరెస్టులు చేశారని ఆయన విమర్శించారు. నిత్యము హైదరాబాద్ ధర్నాలకు వెళ్లకుండా రాష్ట్ర ప్రభుత్వం అరెస్టులు చేస్తుందని ఆయన అన్నారు. ఈ అరెస్టుల పద్ధతి వెంటనే మానుకోవాలని ఆయన అన్నారు. అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ నాయకులు అందరూ ధర్నాలు, నిరసనలు చేసిన సంగతి అప్పుడే మర్చిపోయినట్టు ఉన్నారని ఆయన ఎద్దేవ వేశారు. అధికారంలో ఉంటే ఒక మాట, అధికారం లేకపోతే ఒక మాట నా అని ఆయన అన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో గత నాలుగు, ఐదు రోజుల నుంచి నిత్యం అరెస్టులు చేస్తున్నారని అన్నారు. ఆశ, అంగన్వాడి, గ్రామపంచాయతీ ,మున్సిపల్, మధ్యాహ్నం భోజనం, సివిల్ సప్లై, మెడికల్, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఇలా అనేకమందిని రోజు అరెస్టు చేస్తున్నారని అన్నారు. ఈ అరెస్టుల పద్ధతి ఆపకపోతే కార్మిక వర్గం కన్నెర్ర చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వము అరెస్టుల పద్ధతి మానుకోవాలని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ప్రవీణ్, రాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో అలరించిన బోనాల సంబరాలు

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల కేంద్రంలో గల లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో బుధవారం విద్యార్థిని, విద్యార్థులతో బోనాల సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఆషాడ మాస బోనాల పండుగను పురస్కరించుకుని లిటిల్ పవర్ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినీలను వివిధ వేషధారాలను ధరింపజేసి, నూతన కుండలను తీసుకువచ్చి, కుండలపై దీపాలను వెలిగించి, విద్యార్థులతో పోతురాజుల వేషధారణలను ధరింపజేసి, విద్యార్థినిలతో దేవి అమ్మవారి వేషధారాలు వేయించి,బోనాలను ఎత్తుకొని, లిటిల్ ఫ్లవర్ పాఠశాల నుండి భీంగల్ గ్రామనడిబొడ్డున రోడ్డు గుండా, బస్టాండ్ మీదుగా మంగళ హారతులతో, బోనాలతో, పోతరాజులతో ఊరేగింపుగా పోచమ్మ గుడి వద్దకు వెళ్లి, పోచమ్మ గుడి వద్ద అమ్మవారికి బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా లిటిల్ ఫ్లవర్ స్కూల్ పాఠశాల మహిళఉపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థిని, విద్యార్థులు సైతం బోనాల సందర్భంగా పిల్లాపాపలతో అందరూ చల్లగా ఉండాలని,



పుష్కలంగా వర్షాలు కురయాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకున్నారు. లిటిల్ ఫ్లవర్ పాఠశాల విద్యార్థుల బోనాల పండుగ వేషధారణలతో బోనాల పండుగ సంబరాలు భీంగల్ పట్టణ ప్రజలను, వివిధ పార్టీల నాయకులను, ప్రజాప్రతినిధులను, విద్యార్థిని, విద్యార్థుల, తల్లిదండ్రులను అలరింప చేశాయి. ఈబోనాల పండుగ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్. షఫీ, మేనేజింగ్ సన, ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణ నాయర్ ,



ఉపాధ్యాయుల బృందం నరేందర్ , కలీం, భాను ప్రకాష్,రామకృష్ణ, ప్రైమరీఇన్చార్జ్ చిన్ను, కిషన్, శ్రీనివాస్, విజయ్, నవీన, సాత్విక, విద్యార్థిని,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నార

# కరీంనగర్ ఏసీబీ కోర్టు సంచలన తీర్పు

అక్షర విజేత,కరీంనగర్: ఓ కేసులో నిందితున్ని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచే విషయంలో లంచం ఇవ్వాలని డిమాండ్ చేసి ఏసీబీకి చిక్కిన ఇన్స్పెక్టర్ కు జైలు శిక్షతోపాటు రూ. 12 వేలు జరిమానా విధించింది. కరీంనగర్ ఏసీబీ ప్రత్యేక కోర్టు ఈ మేరకు బుధవారం ప్రత్యేక న్యాయమూర్తి కుమార్ వివేక్ చింతల లచ్చన్నకు అవినీతి నిరోధక చట్టం 1988 ప్రకారం ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష విధించారు. ఏసీబీ ప్రత్యేక కోర్టు పి పి పి. కిషోర్ కుమార్ ప్రాసిక్యూషన్ తరఫున వాదనలు వినిపించారు. ఈ కేసు పూర్వాపరాల ప్రకారం.. ఆదిలాబాద్ జిల్లా వాంకిడి పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 14/2023, సెక్షన్ 354, 448 ఐసీపీలో నిందితునిగా ఉన్న ఉప్పుల కృష్ణనను జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించేందుకు ఆ సమయంలో ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న చింతల లచ్చన్న రూ. 10 వేలు డిమాండ్ చేశారు. నిందితుని తల్లి ఉప్పుల శశికళ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. అప్పుడు కరీంనగర్ రేంజ్ ఏసీబీ డీఎస్పీగా పనిచేస్తున్న టి. సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో లంచం తీసుకుంటుండగా ట్రాప్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన చార్జ్ షీటును ఇన్స్పెక్టర్ రమణ మూర్తి కోర్టులో దాఖలు చేయగా ప్రస్తుతం ఈ కేసు ఐఓ గా ఇన్స్పెక్టర్ వై. కృష్ణ కుమార్ వ్యవహరిస్తున్నారు. 2013 లో జరిగిన ఈ ఏసీబీ ట్రాప్ కు సంబంధించిన తీర్పుపై ప్రత్యక్ష సాక్షుల నుండి వాంగ్మూలాలు, ఏసీబీ అధికారులు కోర్టు ముందు ఉంచిన ఆధారాలను



పరిశీలించిన కోర్టు ఈ మేరకు తీర్పునిచ్చింది.

# మాజీ మంత్రి సబితామ్మకు ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలి.
# బి.ఆర్.ఎస్ మహిళా నాయకురాలు నందిమల్ల.శారద .

అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.
అసెంబ్లీ సాక్షిగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని దూషించిన ముఖ్యమంత్రికి మహిళల గౌరవం లేదని వెంటనే క్షమాపణ చెప్పాలని మాజీ కౌన్సిలర్,బి.ఆర్.ఎస్ మహిళా నాయకురాలు నందిమల్ల.శారద డిమాండ్ చేశారు.
చర్చకు సంబంధం లేకుండా వ్యక్తిగత కక్ష్యతో అక్కలను నమ్ముకుంటే ముంచుతారని, అక్కలను నమ్ముకుంటే బతుకు బస్ స్టాండ్ అనడం అంటే మహిళలందరిని అవమానించినట్లే అని ఈ వ్యాఖ్యలు ముఖ్యమంత్రి హొదాలో ఉన్న వారికి తగదని ఆమె దుయ్యబట్టారు. ఎన్నో పార్టీలు మారిన రేవంత్ రెడ్డి ఒక్క పార్టీ మారిన సబితమ్మను విమర్శించడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది అని అన్నారు.మహిళా కంట కన్నీరు ఒలికితే రాజ్యలే పోయాయని తస్మాత్ జాగ్రత్త అని శారద హెచ్చరించారు.మహిళలకు ఇచ్చిన హామీలు ప్రతి మహిళకు 2500,గ్యాస్ సబ్సిడీ,యువతులకు



స్కూటీలు,బాలింతలకు కె.సి. ఆర్ కిట్టు,స్వయం ఉపాధి అవకాశాలు అంటూ ఓట్లు దండుకుని ఒక్క హామీ కూడా అమలుపర్చకుండా మహిళలను అవమానపరిచింది నిజం కాదా అని ప్రశ్నించారు. 10ఎండ్లలో మహిళలను కంటిరెప్పలా కాపాడిన ఘనత కె.సి.ఆర్ గారికి దక్కిందని నేడు రాష్ట్రములో మహిళకు భద్రత లేదని, అత్యాచారాలు పెరిగిపోయాయని ఒక్కరోజు రాష్ట్రంలో మూడు లైంగిక దాడులు మహిళపై జరిగాయని వనస్థలిపురంలో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ పై సామూహిక అత్యాచారం నల్గొండ జిల్లా శాలిగౌరారంలో దివ్యాంగ మహిళపై లైంగికదాడిట్రావెల్స్ బస్సులో మహిళపై డ్రైవర్ లైంగిక దాడి జరుగుతుంటే చర్యలు తీసుకోకుండా ఉండడాన్ని శారద తీవ్రంగా ఖండించారు.ముఖ్యమంత్రి అవమానానికి కొనసాగింపుగా డిప్యూటీ సి.ఎం భట్టి విక్రమార్క ఏ ముఖం పెట్టుకొని అసెంబ్లీకి వచ్చారని అనడాన్ని తీవ్రంగా ఖండిస్తూ వెంటనే సబితమ్మకు అసెంబ్లీలో బహిరంగంగా ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని నందిమల్ల.శారద డిమాండ్ చేశారు.

# జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు అందజేస్తా...

**హామీకి కట్టుబడి ఉన్నా .. త్వరలోనే భీమవరంలోని పాత్రికేయులకు ఇళ్ల పట్టాలు**

**టస్ట్ ఏర్పాటు చేస్తున్నా .. అందరికి సహకారం అందిస్తాం .. ఎమ్మెల్యే అంజిబాబు**

**పాత్రికేయులంటే ఎంతో అభిమానం గౌరవమని, భీమవరం నియోజకవర్గం**



అక్షరవిజేత,భీమవరం :
సొంత స్థలం కలిగి ఉండాల న్నదే నా ఆశయమని, దానికి నా వంతు పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో ఎమ్మెల్యే అంజి బాబును భీమవరం పాత్రికే యులు కలిసి సమస్యలను తెలియజేశారు. దీనిపై ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ త్వరలోనే ప్రతి జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు అందజేస్తానాని, గతంలో ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నానని అన్నారు. త్వరలో తాను తమ మిత్రులు కలిసి ఒక ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆపదలో ఉన్నవారిని నిరుపేదలకు వైద్యం, విద్యకు నోచుకోని వారికి ఈ ట్రస్ట్ ద్వారా సహాయం అందిస్తామని, పాత్రికేయుల స్వయం సహాయ నిధితో భూమిని కొనుగోలు చేసి తమ ట్రస్ట్ పాత్రికేయులకు అందజేయడం జరుగుతుందని అన్నారు. అన్ని అనుమతులతో పట్టణానికి అనుకుని 30 అడుగుల రోడ్లు కలిగిన గల స్థలాన్ని ఎంపిక చేసి పూర్తి ప్రభుత్వ అనుమతి లతోనే పాత్రికేయులకు ఇళ్ల స్థలాలను అందజేస్తానని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. అతి త్వరలో నే జర్నలిస్టులకు వారి పేర్లు మీద అందజేయడం జరుగుతుందని, జర్నలిస్టు లకు ఏ సమస్య వచ్చిన ఏ సమయంలోనైనా తానూ అందుబాటులోనే ఉంటానని, పాత్రికేయుల అభ్యున్నతికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో భీమవరం పాత్రికేయులు కె ధనరాజ్ (నాని),మానుకొండ.కిరణ్ పత్సమట్ల శ్రీనివాసరాజు, బిట్రా శివకుమార్, గూడూరి నాగరాజు, తాతారావు, కేతా సత్యనారాయణ, కడలి సాయిబాబా, ప్రసాద్, మద్దిరాల రాజేష్, ప్రసన్న, కృష్ణ, అయ్యప్ప, శ్రీనివాస రాజు, తేజారావు, అల్లూరి అరుణ్, జయకుమార్, నిమ్మల అది, వెంకటేష్, బ్రహ్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సిఎంఆర్ఎఫ్ ఫండ్ నీ అందజేసిన నాగపురి కిరణ్ కుమార్

అక్షర విజేత, కొమురవెల్లి: సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం రేబర్తి గ్రామ నిరుపేద పద్మశాలి కుటుంబానికి చెందిన కోట రాజుకి రెండు లక్షల యాభై వేలరూపాయల రూపాయల రూపాటల ఎల్ఒసి ని అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ జనగామ నియోజకవర్గం మద్దూరు మండలం రేబర్తి గ్రామ నిరుపేద పద్మశాలి కుటుంబానికి చెందిన కోట రాజు చిన్న వయసులో కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధ పడుతుండగా, వైద్యానికి పెద్దమొత్తములో డబ్బులు అవసరం పడగా, నిరుపేద కుటుంబం కావడంతో, స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ వెంటనే బీసీ సంక్షేమ మరియు రవాణ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి రెండు లక్షల యాభై వేలరూపాయల రూపాయల ఎల్ఒసి మంజూరు చేయించారు. అట్టి ఎల్ఒసి మంజూరు పత్రాన్ని భాదిత కుటుంబసభ్యులకు నాగపురి కిరణ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ ఎల్ఒసి ని మంజూరు చేయించిన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు అలాగే నాగపురి కిరణ్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బచ్చుల శ్రీనివాస్, మద్దూరు మండల యూత్ కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి వీరేందర్ గౌడ్, మద్దూరు మండల సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర బచ్చల శ్రీకాంత్, రేబర్తి గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు ఈరి రాజు, ప్రధాన కార్యదర్శి కరెడ్ల రఘునందన్, గ్రామ శాఖ కాంగ్రెస్ నాయకులు ఈరీ నరేష్, ఒగ్గు రవి,







అందే సురేష్, లింగంపల్లి సుమన్, గ్రామ యూత్ సభ్యులు నీరటి రమేష్, అవధూత రవీందర్, బయ్యారం మల్లేష్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# బాసర అయ్యప్ప భక్తునికి ఘన సన్మానం

అక్షర విజేత : నిర్మల్ జిల్లా : బాసర ఖమ్మం లో జరిగిన అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ జాతీయ సమావేశంలో బాసర మండల కేంద్రానికి చెందిన జంగం రమేష్ గురుస్వామికి జాతీయ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమితులైన శుభ సందర్భంగా ఈ రోజు బాసర మున్నూరు కాపు సంఘంలో ఘనంగా శాలువాతో సన్మానించి స్వీటు తినిపించిన మున్నూరు కాపు సభ్యులు, చినదొడ్డి నాగరాజు,జంగం మల్లన్న,బల్గం దేవేందర్,రత్నెల్లి రమేష్,బల్గం రామ్మోహన్,చిల్ల రవి,కొట్టే పెద్ద ఎల్లప్ప,గౌరోల్ల రాములు,బషెట్టి శ్యామ్,చిల్ల రాజేష్వర్ కొట్టే చిన్న ఎల్లప్ప,బషెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.....



# డిగ్రీలో ప్రవేశానికి ఆగస్టు 18 వరకు అవకాశం



అక్షర విజేత, మోర్తాడ్ : నిజాంబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల కేంద్రంలో గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం నందు2024-2025 విద్యా సంవత్సరం గాను దూరవిద్య ద్వారా డిగ్రీలో చేరే విద్యార్థుల కుప్రవేశానికి ఆగట్టు 18 వరకు గడువు పొడిగించిందని భీంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్, హెచ్. సతీష్ బుధవారం తెలిపారు. ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు దూర విద్యా ద్వారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరి ఉన్నత విద్య అభ్యసించి తమ భవిష్యత్తును ఉన్నత స్థాయికి చేరేలా భీంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్ విద్యార్థులు చేరాలని భీంగల్ ప్రిన్సిపాల్ డాక్టర్. హెచ్. సతీష్ కోరారు. డిగ్రీ కళాశాలలో చేరే ఇంటర్ విద్యార్థులు ఈ సెల్ నెంబర్లకు 9848581970, లేదా, 738292980 కు ఫోన్ చేసి సంప్రదించి పూర్తిస్థాయి వివరాలు తెలుసుకొని ఇంటర్ విద్యార్థులు డిగ్రీ కళాశాలలో చేరెందుకు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భీంగల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ . హెచ్. సతీష్ తెలిపారు.

# రెవెన్యూ సంబంధ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి,ఖమ్మం జిల్లా కలెక్టర్.



అక్షర విజేత ఖమ్మం టౌన్ :-
బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవిన్యూ అధికారులతో ధరణి, ప్రజావాణి, ధృవీకరణలు, ప్రభుత్వ భూముల పరిరక్షణ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల స్థాయిలో రెవిన్యూ వ్యవస్థ పటిష్టంగా ఉండాలని, ప్రజల సమస్యలు మండల స్థాయిలోనే పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలని అన్నారు. మండలంలోని డిటి, ఆర్ఐ, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ అన్ని క్యాటగిరిలకు చట్టాలపై అవగాహన కలిగేలా శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రెవిన్యూ అధికారులకు సబ్జెక్ట్ పై పూర్తి నాలెడ్జ్ ఉండాలన్నారు. తహసీల్దార్ కార్యాలయం స్పందించలేదు అనే మాట రావద్దన్నారు. ధరణి దరఖాస్తులు సమర్పించెప్పుడు మాడ్యూల్ ప్రకారం సంబంధిత అన్ని డాక్యుమెంట్లు జతచేయాలన్నారు. డాక్యుమెంట్ల పరిశీలన పక్కాగా చేయాలన్నారు. ప్రతి దరఖాస్తు సమర్పించిన నెలలోనే పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. ప్రతి మండల తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల్లో ధరణి సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని చెప్పారు.లి

# నస్తీపూర్ లో నిరుపేద యువకుడి అంత్యక్రియలు జరిపిన డా.వరిగుంతం క్రిష్ణ

**అన్నీ తానై అంత్యక్రియలు చేసి మానవత్వం చాటిన యువ నాయకుడు**

**మానవత్వం చాలా గొప్పది అందరూ నిరుపేదలకు అండగా నిలువాలె**



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
బుధవారం నాడు నస్తీపూర్ గ్రామంలో ఒక నిరుపేద యువకుడు అనారోగ్యంతో అకాల మరణం చెందాడు. అతని మరణంతొ చలించి పోయిన కాంగ్రెస్ పార్టీ హత్నూర మండల అధ్యక్షుడు డా.వరిగుంతం క్రిష్ణ అన్ని తానై ఆ యువకుడి అంత్యక్రియలు దగ్గరుండి జరిపాడు. ఈ సందర్భంగా క్రిష్ణ మాట్లాడుతూ ఆ యువకుడికి ఎవరు దిక్కు లేరని మృతునికి అమ్మ ఉందని ఆమెకి కూడా ఆరోగ్యం సహకరిస్తాలేదని తెలిపాడు. ఆమెకు చేతికి వచ్చిన కొడుకు మరణం తీరని లోటని ఆవేదన చెందాడు. ఆమెకు కృష్ణ ప్రగాఢ సానుభూతిని తెలిపాడు. ఆ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని చెప్పాడు. కొడుకు మృతితో ఆమె ఒంటరి మహిళగా మిగలడంతో చూసిన వారు కన్నీరు పర్యంతం చెందారు. ఇలాంటి కార్యమంలో మృతుని కుటుంబానికి సహాయ సహకారాలు అందించినందుకు తన మనసుకు ఎంతో తృప్తిని ఇచ్చిందని క్రిష్ణ తెలిపాడు. అందరు మానవత్వం తొ ముందుకు వచ్చి నిరు పేదలను ఆదుకునే ఏ కార్యంలొనైనా పాలు పంచుకోవాని సూచించారు.



అక్షర విజేత NEWS
గురువారం 1 ఆగస్టు 2024
హైదరాబాద్

## శంషాబాద్ చేరుకున్న నూతన గవర్నర్....
## స్వాగతం పలికిన సీఎం రేవంత్ రెడ్డి



అక్షర విజేత రాజేంద్రనగర్
శంషాబాద్ విమానాశ్రయంలో తెలంగాణ నూతన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వాగతం పలికారు. బుధవారం త్రిపుర నుంచి శంషాబాద్ విమానాశ్రయం చేరుకున్న నూతన గవర్నర్కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి, డీజీపీ జితేందర్, త్రివిధ దళాలల అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ సలహా దారు హర్కార వేణుగోపాల్ రావు, గవర్నర్ కార్యదర్శి బి.వెంకటేశం ఇతర ఉన్నతాధికారులు స్వాగతం పలికారు.అనంతరం శంషాబాద్ విమానాశ్రయంలో నూతన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సాయుధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు.బుధవారం సాయంత్రం 5:30 గంటలకు త్రిపుర మాజీ ఉప ముఖ్యమంత్రి జిష్ణుదేవ్ వర్మ తెలంగాణ నూతన గవర్నర్గా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాదే జిష్ణు దేవ్ వర్మ చేత ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ చీఫ్, ప్రతిపక్ష నేత కేసీఆర్, విపక్ష పార్టీల నేతలు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు హాజరుకానున్నారు.

## సాయి గాయత్రి బాలికల కళాశాల లో ఘనంగా ట్రెడిషనల్ డే వేడుకలు





అక్షర విజేతఎల్బీ.నగర్
హస్థినాపురం చౌరస్తా లోని ఉన్నటువంటి సాయి గాయత్రి బాలికల కళాశాల లో బుధవారం ట్రెడిషనల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.దాదాపు ఆరు వందల మంది కళాశాల హస్థినాపురం చౌరస్తా లోని ఉన్నటువంటి సాయి గాయత్రి బాలికల కాలేజీ లో బుధవారం ట్రెడిషనల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.కళాశాల విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో తెలుగు ధనం ఉట్టిపడేల అలరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శోభా రెడ్డి మాట్లాడుతూ..రాను రాను తెలంగాణ సాంప్రదాయాలు అంతరించి పోతున్నాయని తెలంగాణ సాంప్రదయాలను ప్రజలందరికి తెలియజేయాలనే ఉద్దేశ్యం తో ఈ వేడుకలు నిర్వహించామని ప్రతి సంవత్సరం ఈ సాంప్రదాయ వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థినిలు సాంప్రదాయ దుస్తులతో తెలుగు ధనం ఉట్టిపడేల అలరించారు.ఈ సందర్భంగా చైర్మన్ యాదగిరి,కళాశాల ప్రిన్సిపాల్ శోభ మాట్లాడుతూ..రాను రాను తెలంగాణ సాంప్రదాయాలు అంతరించి పోతున్నాయని తెలంగాణ సాంప్రదయాలను ప్రజలందరికి తెలియజేయాలనే ఉద్దేశ్యం తో ఈ వేడుకలు నిర్వహించామని ప్రతి సంవత్సరం ఈ సాంప్రదాయ వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం లో సునీత,మాధవి, శైలజ,వైశాలి, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# అజ్జమర్రి గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ లేకుండానే గ్రామ సభ

**ఎయిర్టెల్ సెల్ టవర్ కి గ్రామ పంచాయతీ అనుమతి అవసరం లేదన్న కార్యదర్శి**

**గ్రామ సభకు డుమ్మా కొట్టి నిర్లక్ష్యం వహించిన స్పెషల్ ఆఫీసర్ పై చర్యలకు వినతి**

**గ్రామపంచాయతి అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన సెల్ టవర్ పై చర్యలు ఏవి**



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి
గ్రామాల్లో సర్పంచుల పదవి కాలం ముగిశాక రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్ల పాలన తీసుకవచ్చింది. కానీ అజ్జమర్రి గ్రామంలో సమస్యల పరిష్కారం కొరకు గ్రామసభ ఏర్పాటు చేశారు. కానీ ఈ సభకు ప్రత్యేక అధికారిగా నియమితులైన సదరు అధికారి పాల్గొనకపోవడం పాలన పట్ల ఆయనకు ఎంత చిత్తశుద్ధి ఉందొ ఇట్టే అర్థమవుతుంది. మిగతా అధికారులు తూ తూ మంత్రంగా గ్రామసభ నిర్వహించిన వైనం చిలిపి చెడు మండలంలోని అజ్జమర్రి గ్రామంలో చోటుచేసుకుంది. ఆ గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు గ్రామసభ ఏర్పాటు చేశారు. పంచాయతీ కార్యదర్శి, ఆశా వర్కర్, అంగన్వాడీ టీచర్లు పాల్గొని గ్రామసభ జరిపారు. ప్రత్యేక అధికారిగా నియమితులైన బాల్ రెడ్డి మాత్రం మండల కేంద్రమైన చిలప్ చెడ్ లొ ఉండి కూడా గ్రామసభలో పాల్గొనలేదని తెలిసింది. ప్రత్యేక అధికారిగా నియమితులైన బాల్ రెడ్డి గ్రామ సభను జరిపి సమస్యల పరిష్కారం దిశగా కృషి చేయాల్సింది పోయి ఆయన హాయిగా ఆఫీసులో సేద తీరుతు గ్రామ సభకు డుమ్మా కొట్టి నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉండగా గ్రామంలో ఎయిర్టెల్ కంపెని వారు ఏర్పాటు చేసిన సెల్ టవర్ కి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా సెల్ టవర్ ఏర్పాటు చేస్తున్నారని గ్రామసభలో గ్రామస్తులు సభ దృష్టికి తెచ్చారు. సెల్ టవర్ నిర్మాణానికి ఎలాంటి అనుమతులు అవసరం లేదని గ్రామ కార్యదర్శి సభ ముఖంగ చెప్పడంతో గ్రామస్తులు ఆశ్చర్యానికి లోనయ్యారు. వర్షాకాలం అయినందున గ్రామంలో పారిశుద్ధ్యం, మురుగు కాలువల శుభ్రత, సిసి రోడ్లు తదితర అంశాలపై సభలో చర్చించారు. ఉన్నతాదికారులు స్పందించి గ్రామంలో గ్రామపంచాయతి అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన సెల్ టవర్ పై అలాగే గ్రామ సభకు డుమ్మా కొట్టి విధులకు నిర్లక్ష్యం వహించిన స్పెషల్ ఆఫీసర్ పై తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పేదవాడి సొంతింటి కల తెదేపాతో సాధ్యం...
## జిల్లా టిడిపి అధ్యక్షుడు మంతెన రామరాజు...



అక్షరవిజేత,భీమవరం:
ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం ఖజానాలో పైసా లేదు. ప్రతి శాఖలో అప్పులే కనపడుతున్నాయి తప్ప ఆదాయ వనరులు లేవని పశ్చిమగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షుడు మంతెన రామరాజు తెలిపారు. టిడిపి జిల్లా కార్యాలయంలో టిడిపి ముఖ్య నాయకులు ప్రధాన కార్యదర్శి జిత్తిగా శ్రీనివాస్ లతో నిర్వహించిన సమావేశంలో మంతెన రామరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన మొదటి రోజే కీలకమైన ఐదు హామీలు అమలుకై ఐదు ఫైల్స్ ముఖ్యమంత్రిగా సంతకాలు చెయ్యగా వేలాదిమంది నిరుద్యోగులు, రైతులు, 65 లక్షల మంది పింఛనుదారులు, యువత, పేదలకు లబ్ది చేకూ రుతుందన్నారు.ఇచ్చిన అన్ని హామీలను ఒక్కక్కటిగా నెరవే ర్చుకుంటూ పోతున్న ఎన్డీఏ సర్కార్ ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకుందని హౌసింగ్ ఫర్ అల్ అనే నినాదంతో చంద్రన్న ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు.20 14 లో ప్రతీ పేదవాడికి ఇళ్లు కట్టించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పీఎంఏవై కింద కేంద్ర వాటా రూ.1.80 లక్షలతో పాటు రాష్ట్ర వాటాగా గ్రామీణ ప్రాంతాల వారికి రూ.50 వేలు, పట్టణ ప్రాంతాల వారికి రూ.1 లక్ష సాయం అందించడం ద్వారా 12 లక్షల మందికి లబ్ధి చేకూరిం దన్నారు.2019 లో అధికారం లోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం పేదల కలలపై నీళ్లు పోసిందని పేదలందరికీ ఇళ్లు కట్టిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి పట్టాలు మాత్రమే ఇస్తాం ఇళ్లు మీరే కట్టుకోవాలని మాట తప్పిందన్నారు. కేంద్ర సాయం రూ.1.80 లక్షలు తప్ప పేదల ఇంటి నిర్మాణానికి గత ప్రభు త్వం ఇచ్చింది సూన్యం మని ఒక్క పట్టణ ప్రాంత లబ్దిదారు లకు ఉపాధి హామీ పథకం కింద రూ.30 వేలు అందించి చేతులు దులుపేసుకున్నారని విమర్శిం చారు.కేంద్ర గృహ నిర్మాణాల కోసం ఇచ్చిన రూ.5 వేల కోట్లను కూడా దారి మళ్లించా రని ఇళ్ళ స్థలాలకు పట్టణాల్లో 1.5 సెంటు, గ్రామాలలో 2 సెట్లు టీడీపీ ఇవ్వగా దాన్ని జగన్ రెడ్డి సెంటుకే కుదించి పేదలకు అన్యాయం చేశారని తెలిపారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్ప డడంతో పేదల ఆశలు మరలా చిగురించాయని పేదవాడి ఆశల మేరకే చంద్రబాబు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు లేని వారికి గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు అందజేయనున్నట్లు తెలిపారు.
సొంత స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకోలేని వారికి కూడా రాష్ట్ర ప్రభుత్వం సాయం చేయనుందని పేద మధ్య తరగతి వారి ఇళ్ల నిర్మాణం కోసం రూ.4 లక్షలు అందజే యనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారని ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా 40% (రూ.1.50 లక్షలు) కాగా కేంద్ర ప్రభుత్వం వాటా 50% (.2.50 ఆ) జూ 600 ఇళ్ల నిర్మాణంలో పేదలు ఇబ్బందులు పడకూడదనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకన్నారని వాటితో పాటు జర్నలిస్టులకు కూడా ఎన్డీఏ ప్రభుత్వంతో ఇళ్లు కట్టించి ఇస్తున్నామన్నారు.గత వైసిపి ప్రభుత్వం హాయంలో ఇళ్ల పట్టా వచ్చి ఇళ్లు నిర్మించుకోలేని స్థితిలో ఉన్న వారికి పీఎంఏవై 2.0 పథకం వర్తించదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిందని అయినా వారిని ఒప్పించే దిశగా చంద్రబాబు ప్రయత్నం చేస్తు న్నారన్నారు.కోర్టు వివాదం కారణంగా ఇళ్లు కట్టుకోలేక పోయిన అనురావతి, ఇతర ప్రాంతాల్లోని వారికి ఈ పథకం వర్తించేలా చర్యలు తీసుకుంటు న్నామని సీఎంఏవై-1.0 కింద పెండింగ్లో ఉన్న ఇళ్లను వంద రోజుల్లో 1.25 ఇళ్లను,ఏడాదిలో మొత్తంగా 8.25 లక్షల ఇళ్లను పూర్తి చేసి పేదలకు అందించా లనే లక్ష్యంతో కూటమి ప్రభు త్వం అడుగులు వేస్తుందని తెలిపారు.కేంద్ర పథకాలను వినుయోగించి రహదారులు, విద్యుత్, త్రాగు నీరు వంటి మౌలిక వసతులను దశల వారిగా ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి చేస్తుందని గత వైసిపి ప్రభుత్వం పూర్తి చేయకుండా నిలిపివేసిన ఇళ్లను నిర్మాణాల ను కూడా పూర్తి చేసి పేదలకు అందించనున్నామని గత ప్రభుత్వం మాదిరిగా రద్దుచేసే యోచనలో కూటమి ప్రభుత్వం లేదని ఇది గత ప్రభుత్వం మాదిరిగా రాక్షస ప్రభుత్వం కాదని పేదల పక్షపాత ప్రభుత్వం మని తెలిపారు.

# పదవి విరమణ చేసిన సిబ్బంది సన్మానం

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : పోలీసు కమిషనరేట్ పరిధిలో పదవి విరమణ చేసిన సిబ్బంది పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగెనవర్ ఘనంగా సత్కరించారు. బుధవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పదవి విరమణ చేసిన సిబ్బందికి శాలువలతో సత్కరించి సర్టిఫికేటు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. జాన్కంపేట్ సి.టి.సి ఎస్.ఐ ఎ. దేవ్ రావ్, పోలీస్ కంట్రోల్ రూమ్ ఎస్సై డి.మహేంధర్, పోలీస్ కంట్రోల్ రూమ్ ఎస్.ఐ. ఎస్. గ్యాన్ సింగ్, 5వ టౌన్ ఎఎస్సై సత్యానంద్ లు పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగెనవర్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఎంతో పనివత్తిడితో విధులు నిర్వహించి ఎలాంటిరిమార్కు లేకుండా పదవివిరమణ చేయడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పక ఉంటుందన్నారు. పోలీస్ శాఖలో ఎంతో పని ఒత్తిడితో విధులు నిర్వహించి ఎలాంటి రిమార్కు లేకుండా పదవి విరమణ చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు. పదవి విరమణ అనంతరం మీకు ఎలాంటి అవసరం వచ్చిన మీకు ఎల్లవేళల సహాయపడుతామని,మీ కుటుంబ సభ్యులు అయురారోగ్యాలతో ఉండాలని, మీ పిల్లల భవిష్యత్తు బాగుండాలని ఆకాంక్షించారు. ఈ వీడ్కోళ్లు సందర్భంగా అదనపు డి.సి.పి (అడ్మిన్) బి. కోటేశ్వరరావు, ఎ.ఓ శ్రీనివాస్, ఆఫీస్ సూపరింటెండెంటు శంకర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ,షకీల్ పాషా , వారి కుటుంబ సభ్యులు హాజరయ్యారు.









## గన్నేరువరం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి




అక్షర విజేత,మానకొండూరు:
కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గన్నేరువరం పోలీస్ స్టేషన్ ను బుధవారం రోజున సిపి అభిషేక్ మహంతి, ఐపీఎస్ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసి, వాటికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని పోలీసులకు సూచించారు. విజిబుల్ పోలీస్ స్టేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతినెల వారికి సంబంధించిన నూతన సమాచారాన్ని సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టిన నూతన చట్టాలను అమలు జరిగేలా చూడాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా, పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజలకు అవగాహన పెంచాలన్నారు. పలు కేసులకు సంబంధించిన పెండింగ్ వారెంట్లను అమలు చేయాలన్నారు. తరచూ జరిగే రోడ్డు ప్రమాదాలను బ్లాక్ హెూల్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి మత్తు పదార్థాలు, ఇసుక అక్రమ రవాణా మరియు పీడీఎస్ బియ్యం, పేకాట ఆడే స్తావరాలను గుర్తించి కేసులు నమోదు చేసి వాటిపై ఉక్కు పాదం మోపాలన్నారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం ఎస్ఐ తాండ్ర నరేష్, అధికారులు. సిబ్బంది పాల్గొన్నారు

## నరెడ్ల గూడ గ్రామంలో బోనాల పండగ



అక్షర విజేత షాబాద్:
మండలంలోని నరెడ్ల గూడ గ్రామంలో ప్రజలు ఘనంగా బోనాల పండుగ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముక్కు విశ్వనాథం,బర్క కృష్ణ, యాదవ్ కుమ్మరి యాదయ్య,ముక్కు సంజీవ,గడ్డ మీది యాదగిరి, ముక్కు దేవయ్య, శంకర్, ముక్కు లక్ష్మణ్, బర్క సాయన్న,పెంద్యాల చందు.జగన్, అంబేద్కర్బర్క మల్లేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి లైన్స్ క్లబ్ విరాళం అందజేత




అక్షర విజేత పిట్లం.
పిట్లం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిల్లర్గి ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి లో 9.8 గ్రేడ్ సాధించి బాసర %××% లో సీటు సాధించిన గంగామణి అనే పేద విద్యార్థికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు లైన్స్ క్లబ్ ఎప్పుడు అండగా ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ కిషన్, కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి బాలు, కొంతం రాజ్ కుమార్ పాల్గొన్నారు ??




# కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వం

- జీవో 58,59 ప్రకారం భూ స్థల పట్టాల రెగ్యులరైజేషన్
- పాపన్నపేట మండలం లో 75 మంది లబ్ధిదారులకు పట్టాల పంపిణి
- నియోజకవర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్



అక్షరవిజేత, మెదక్:
కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం అని.. పేద పక్షం వైపు కాంగ్రెస్ పార్టీ నిలబడుతుందని మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. బుధవారం పాపన్నపేట మండలం లోని 75 మంది లబ్ధిదారులకు జీవో 58, 59 లో రెగ్యులరైజేషన్ చేసి స్థల పట్టాలను అందజేశారు.

## ప్రజా సంఘాల నాయకుల అక్రమ అరెస్టుల పట్ల సిపిఎం ఖండన

**ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి**

**ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలియజేసే హక్కును హరించడం సరికాదు**

**సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
జిల్లాలో వివిధ ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారం ఛలో అసెంబ్లీ పిలుపుల సందర్భంగా వెళ్తున్న క్రమంలో ఉద్యోగస్తులు, కార్మికులతో పాటు ప్రజా సంఘాల నాయకులను పోలీసులు అర్ధరాత్రి వేళలో ఇండ్లకు వెళ్ళి అరెస్టులు చేయడం సరికాదని, ఈ చర్యలను సిపిఎం సంగారెడ్డి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులు, కార్మికుల సమస్యలు వెంటనే నెరవేర్చాలని సిపిఎం సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన చేసుకునేందుకు అనుమతించాలని, అక్రమ అరెస్టులు ఆపాలని ఆయన కోరారు. ప్రజా పోరాటాలను నిర్బంధాలతో ఆపాలని చూడటం సరికాదని తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న వారిపై నిర్భందం మోపడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ కార్మిక సంఘాలతో చర్చలు జరిపి వారి సమస్యలు పరిష్కరించాలని సిపిఎం సంగారెడ్డి జిల్లా కమిటీ కోరుతుందని ఆయన తెలిపారు.

## టిడిపి నాయకులకు సముచిత స్థానం కల్పించాలి

లిఅక్షరవిజేత,భీమవరం:
భీమవరం నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకుల కు నామినేటెడ్ పదవుల నియామకంలో అత్యధిక శాతం సముచిత స్థానం కల్పించాలని మంగళగిరిలోని టిడిపి రాష్ట్ర కార్యాలయంలోని వినతుల స్వీకరణ ఇన్చార్జిలు రాష్ట్రమంత్రి గొలుసు పార్థసారధి టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి లకు భీమవరం,వీరవాసరం మండలాలు మరియు పట్టణ టిడిపి కమిటీల అధ్యక్ష ప్రధాని కార్యదర్శులు వినతిపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా కమిటీ అధ్యక్షులు కొల్లేపర శ్రీనివాస్ ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు రేవు వెంకన్నలు మాట్లాడుతూ భీమవరం నియోజకవర్గంలోని సుమారు 300 మంది టిడిపి నాయకులు పార్టీ ఆదేశించిన అన్ని కార్యక్రమాలు ఇటీవల జరిగిన ఎన్నికలలో అంకుటీత దీక్షతో ఎన్డీఏ కుటమీ అభ్యర్థుల విజయానికి విశేషకృషి చేయడం జరిగిందని పార్టీ పటిష్టతకు కృషి చేసినటువంటి టిడిపి నాయకులకు అత్యధిక శాతం నామినేటెడ్ పదవులు కేటాయించాలని కోరారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఇందుకురి సుబ్రహ్మణ్యరాజు గూడూరి సుబ్బారావు రెండు మండలాల అధ్యక్ష కార్యదర్శులు కొల్లేపర శ్రీనివాస్ వీరవల్లి శ్రీనివాస్ రేవు వెంకన్న కౌరూ పృథ్విశంకర్ జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి ఉప్పులూరి చంద్రశేఖర్ టిడిపి నాయకులు నేదునూరి గంగాధర్ తిలక్ కోరిపల్లి శ్రీనివాస్ చోడిశెట్టి నారాయణస్వామి కొయ్యలగడ్డ గణపతి చింతా కనకయ్య తదితర నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కమిటీ అధ్యక్షులు కొల్లేపర శ్రీనివాస్ ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు రేవు వెంకన్నలు మాట్లాడుతూ భీమవరం నియోజకవర్గంలోని సుమారు 300 మంది టిడిపి నాయకులు పార్టీ ఆదేశించిన అన్ని కార్యక్రమాలు ఇటీవల జరిగిన ఎన్నికలలో అంకుటీత దీక్షతో ఎన్డీఏ కుటమీ అభ్యర్థుల విజయానికి విశేషకృషి చేయడం జరిగిందని పార్టీ పటిష్టతకు కృషి చేసినటువంటి టిడిపి నాయకులకు అత్యధిక శాతం నామినేటెడ్ పదవులు కేటాయించాలని కోరారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఇందుకురి సుబ్రహ్మణ్యరాజు గూడూరి సుబ్బారావు రెండు మండలాల అధ్యక్ష కార్యదర్శులు కొల్లేపర శ్రీనివాస్ వీరవల్లి శ్రీనివాస్ రేవు వెంకన్న కౌరూ పృథ్విశంకర్ జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి ఉప్పులూరి చంద్రశేఖర్ టిడిపి నాయకులు నేదునూరి గంగాధర్ తిలక్ కోరిపల్లి శ్రీనివాస్ చోడిశెట్టి నారాయణస్వామి కొయ్యలగడ్డ గణపతి చింతా కనకయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## తిరుమాలి గ్రామ సమస్యలను పరిష్కరించాలని వినతి

అక్షర విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి : ఏలేశ్వరం మండలంలోని తిరుమాలి గ్రామంలో ఉన్న పలు సమస్యలను ప్రత్తిపాడు నియోజకవర్గం శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజాకు ఆ గ్రామం యూత్ లీడర్ కోరుకొండ నూకరాజు వివరించారు. ఈ సందర్భంగా నూకరాజు మాట్లాడుతూ గ్రామంలో ప్రధానంగా రహదారి నిర్మాణానికి తగు చర్యలు తీసుకోవాలని శాసన సభ్యురాలు సత్యప్రభ రాజా ను కోరినట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా గ్రామంలో డ్రైనేజ్ వ్యవస్థ, రైతులకు సాగునీరు ఎదట లేకుండా తదిత తదితర సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సమస్యలపై తొందరలోనే పరిష్కరిస్తానని శాసన సభ్యురాలు హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ఎంపీటీసీ పసల సూరిబాబు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

## యువ కళోత్సవ్ -2024 పోస్టర్ల ఆవిష్కరణ




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ డిస్ట్రిక్ట్ డాన్స్ అసోసియేషన్ , తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఆగస్టు 17న యువ కళోత్సవ్ -2024 (జిల్లా స్థాయి సాంస్కృతిక కార్యక్రమం) పోస్టర్లను బుధవారం ట్రస్మ జిల్లా అధ్యక్షుడు నిత్యనందం చేతుల మీదుగా ఆవిష్కరించారు కళలు, సంస్కృతి సంప్రదాయాలు దేశ భక్తి నేటి యువతలో పెంపొందించే దిశగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని నిజామాబాద్ డిస్ట్రిక్ట్ డాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తోగటి ఆనంద్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి తోట సతీష్, గౌరవ సలహాదారులు డా.మద్దుకూరి సాయిబాబు, పసునూరి వినయ్ కుమార్, ఉపాధ్యక్షులు తోట ప్రశాంత్, ఈ.సి మెంబర్ సిద్దు, కార్యవర్గ సభ్యులు చందు, అంకుష్,రఘు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కొమురవెల్లి మండలం లో ఉన్న కేజీవీబీ నీ ఇంటర్మీడియట్ వరకు అప్డేట్ చెయ్యాలి ఎస్ఎఫ్ఐ కొమురవెల్లి మండల కార్యదర్శి తాడూరి భరత్ కుమార్ డిమాండ్



అక్షర విజేత, కొమురవెల్లి: భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కొమురవెల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ కొమురవెల్లి మండల కార్యదర్శి తాడూరి భరత్ కుమార్ మాట్లాడుతూ కొమురవెల్లి లో కేజీవీబీలో ప్రస్తుతం ఇప్పటివరకు టెన్త్ క్లాస్ వరకు నడుస్తున్న పరిస్థితి ఉన్నది అని వారు తెలిపారు దానిని ఇంటర్మీడియట్ కి అప్డేట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇంటర్మీడియట్ వారు ఉంటే విద్యార్థులకు మంచి సౌకర్యం ఉంటదని దానివల్ల బాలికలకు రక్షణగా ఉంటదని కావున తక్షణమే విద్యాశాఖ అధికారులు స్పందించి కొమురవెల్లి ఉన్నటువంటి కేజీబీవీ ఇంటర్మీడియట్ వరకు అప్డేట్ చేయాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనేక పోరాటం చేస్తామని వారు తెలిపారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
గురువారం 1 ఆగస్టు 2024
హైదరాబాద్

## తిరుమాలి గ్రామ సమస్యలను పరిష్కరించాలని వినతి



అక్షర విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి : ఏలేశ్వరం మండలంలోని తిరుమాలి గ్రామంలో ఉన్న పలు సమస్యలను ప్రత్తిపాడు నియోజకవర్గం శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజాకు ఆ గ్రామం యూత్ లీడర్ కోరుకొండ నూకరాజు వివరించారు. ఈ సందర్భంగా నూకరాజు మాట్లాడుతూ గ్రామంలో ప్రధానంగా రహదారి నిర్మాణానికి తగు చర్యలు తీసుకోవాలని శాసన సభ్యురాలు సత్యప్రభ రాజా ను కోరినట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా గ్రామంలో డ్రైనేజ్ వ్యవస్థ, రైతులకు సాగునీరు ఎదట లేకుండా తదిత తదితర సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సమస్యలపై తొందరలోనే పరిష్కరిస్తానని శాసన సభ్యురాలు హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ఎంపీటీసీ పసల సూరిబాబు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

## ఇంపాక్ట్ సంస్థ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు చదువుపై అవగాహన




అక్షర విజేత పిట్లం.
మద్దెల చెరువు ప్రాథమికోన్నత పాఠశాలలో ఇంపాక్ట్ సంస్థ వారు పిల్లల కు లిమోటివేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వక్త మహేందర్ గౌడ్ మాట్లాడుతూ పిల్లలు ఎలా వుండాలి, సమాజం లో ఎలా మెసులుకోవాలి, చదువు పై ఆసక్తి, లక్ష్యం ఎలా ఏర్పరుకోవాలి , దాని కోసం ఎలా కష్ట పడి , ఇష్టం తో చదవాలి.. ఎలాంటి అభిరుచులు అలవరచుకోవాలి మొదలైన విషయాల పై పిల్లలకి మంచి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపధ్యాయులు సుంక్యా, సిబ్బంది మధుసుధన్, అరుణ్ కుమార్ తది తరులు పాల్గొన్నారు. వక్త గారి సందేశం విన్న పిల్లలు ఎంతో స్ఫూర్తి నీ పొందాము అని సంతోషం వ్యక్తం చేశారు. వక్త గారికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన



లిఅక్షరవిజేత,భీమవరం:
పాలకోడేరు మండలం శృంగవృక్షం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ జిల్లా కోఆర్డినేటర్ అరుణ కుమారి రైతులకి కోడిగుడ్డు నిమ్మరసం ద్రావణం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కోడిగుడ్డు నిమ్మరసం తయారు చేసే విధానాన్ని రైతులకు, ఎస్ ఎస్ జి మహిళలకు వివరించారు. ఒక ఎకరానికి నిమ్మరసం రెండు లీటర్లు, కోడిగుడ్లులు12 తీసుకోవాలన్నారు. ముందుగా గాజు సీసాలో నిమ్మరసం పోసి, కోడి గుడ్లు ఒకదాని మీద ఒకటి పెట్టి 12 రోజులు నుంచి 15 రోజులు ఉంచాలన్నారు. తర్వాత వడగట్టుకుని పావు కిలో బెల్లం కలిపినట్లయితే కోడిగుడ్డు నిమ్మరసం తయారవుతుందన్నారు. ఒక ఎకరానికి పావు లీటర్ కోడిగుడ్డు నిమ్మరసం 200 లీటర్లు నీటిలో కలుపుకొని వరి పొలం పై పిచికారి చేయాలని సూచించారు. వరిలో మొక్క ఎదుగుదలకు గ్రోత్ ప్రమోటర్ గా ఉపయోగపడుతుంది అని చెప్పారు. కాయగూరల్లో పూత పిండి రాలకుండా ఉపయోగపడుతుంది అని తెలిపారు. మండల ఇన్చార్జి సిహెచ్. రవికుమార్, ఎన్ దుర్గారావు, ఎం అప్పారావు, వి శ్రీ కల, ఎన్ కుమారి, మహిళా సంఘం సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీకి ఉపయోగపడే పరిశ్రమల స్థాపించి దేశానికి ఆదర్శంగా నిలవాలి....

### జేఎన్టీయూకే ఇన్చార్జ్ వైస్ ఛాన్సలర్ కె వి ఎస్ జి మురళీకృష్ణ ...




లిఅక్షరవిజేత,భీమవరం:
సొసైటీకి ఉపయోగపడే విధంగా ఇంజనీర్లుగా తయారై మంచి పరిశ్రమల స్థాపించి దేశానికి ఆదర్శంగా నిలవాలని జవహర్లాల్ నెహ్రూ టెక్నాల జికల్ యూనివర్సిటీ కాకినాడ ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె వి ఎస్ జి మురళీకృష్ణ కాబోయే ఇంజనీర్లకు సూచన చేశారు. భీమవరం ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు నిర్వహించిన ఓరియంటేషన్ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జేఎన్టీయూ ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె వి ఎస్ జి మురళీకృష్ణ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచే ఫార్మా కంపెనీనీ ప్రారంభించిన ఒక మహోన్నత వ్యక్తి ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ చేశారని అదేవిధంగా, ఎందరో మేధావులు తమ పరిశోధనలతో సొసైటీ కి ఉపయోగపడే విధంగా చేసిన సేవలను ఆయన వివరించారు. ప్రతి విద్యార్థి తను పలానా సబ్జెక్ట్ అయితేనే విజయాలు సాధించగలనని ఆలోచన చేయటం సరైన పద్ధతి కాదన్నారు. మహనీయులు సాధించిన విజయాలు స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన సూచన చేశారు. విద్యార్థి తన దైనందిన జీవితంలో స్పష్టంగా మాట్లాడటం ,తన అభిప్రాయాలను స్పష్టంగా చెప్పటం, సబ్జెక్టు పై పూర్తి అవగాహన ఏర్పరచుకోవడం, సమయపాలన అన్నిటికీ ప్రాధాన్య ఇస్తేనే ఉన్నత శిఖరాల అందుకోగలరని నొక్కి చెప్పారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ మాట్లాడుతూ తన తాత నాగార్జునసాగర్ ప్రాజెక్టు కాంట్రాక్టర్లు ఒకరైన సాగి రామకృష్ణంరాజు గ్రామీణ ప్రాంతంలో ఒక ఇంజనీరింగ్ కళాశాల స్థాపించి ప్రపంచానికి వేలాది ఇంజనీర్లను అందిస్తున్న ఘనత ఆ మహోన్నత వ్యక్తికి దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తితో కళాశాలను మరింతగా ప్రగతి పథంలో నడిపేలా చేస్తామని పేర్కొన్నారు. కళాశాల డైరెక్టర్ డా. ఎం జగపతి రాజు, ప్రిన్సిపల్ డా. కె.వి మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ విద్యార్థులకు అధునాతనమైన లేబరేటరీస్తోను, నూతన టెక్నాలజీని అందిస్తూ అన్ని వసతులతో కళాశాల తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్లేస్మెంట్స్ లో కూడా తమ విద్యార్థులు ఎన్నో విజయాలు అందుకుంటున్నారని వెల్లడించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యక్షులు ఎస్వి రంగరాజు ,వివిధ విభాగాల హెడ్స్ పాల్గొన్నారు. దేశంలోనే ప్రతిష్టాకరమైన కాకినాడ జేఎన్టీయూ ఇన్చార్జి వైస్ ఛాన్సలర్గా నియమితులైన డాక్టర్ కె వి ఎస్ జి మురళీకృష్ణ ను కళాశాల యాజమాన్యం తరపున ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల పూర్వ విద్యార్థి, సీనియర్ ఐపీఎస్ అధికారి ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ పి హెచ్ డి రామకృష్ణ ఆన్లైన్లో వర్చువల్ గా విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ ఎస్ ఆర్ కే ఆర్ లో నేర్పిన క్రమశిక్షణ వలనే తాను ఉన్నత శిఖరాలను అందుకోగలిగాను అని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఇతవు చెప్పారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయండి..


**-అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి..**
**-పూర్తి అయిన వాటిని లబ్ధిదారులకు అందించే ఏర్పాట్లు చేపట్టాలి..**
**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్**




అక్షర విజేత,కరీంనగర్:
జిల్లాలో పెండింగ్లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంపై అధికారులు తహసీల్దార్లతో సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా గతంలో జిల్లాకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎన్ని మంజూర య్యాయి.. ఇప్పటివరకు ఎన్ని పూర్తి చేశారు.. ఎన్ని పెండింగ్లో ఉన్నాయి. వాటి గల కారణాలు ఏంటి.. అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.. గతంలో జిల్లాకు 67 44 ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. వీటిలో 4913 ఇండ్లకు అగ్రిమెంటు జరిగిందని చెప్పారు. ఇంకా ప్రారంభించనీ ఇండ్ల నిర్మాణానికి వెంటనే పనులు చేపట్టి పూర్తి చేయాలని సూచించారు. చివరి దశలో ఉన్న ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన చిన్న, చిన్న పనులు వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు అందించే ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అధికారులు తరచూ పనులను పరిశీలిస్తూ వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్ఓ పవన్ కుమార్ కరీంనగర్, హుజురాబాద్ ఆర్డీవోలు కే మహేశ్వర్ రమేష్ బాబు, హౌసింగ్ ఎస్ ఈ శ్రీనివాస్, ఇంజనీరింగ్ అధికారులు, తహసిల్దార్లు పాల్గొన్నారు.

## ‘మహిళా శక్తి” కి బీమాతో..ధీమా

### -మొగుళ్ళపల్లి ఏపిఎం రవి వర్మ



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వినూత్న ఓరవడితో..సాహసోపేతమైన నిర్ణయాలతో..రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధికి బాటలు వేస్తూ ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సంఘాల సభ్యులకు అత్యంత ప్రాధాన్యతను కల్పిస్తున్నారని..అందులో భాగంగానే హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ వేదికగా మార్చి 12న నిర్వహించిన “మహిళా శక్తి” డిక్లరేషన్ మహాసభలో నూతనంగా ప్రవేశపెట్టిన బీమా పథకంతో స్వయం సహాయక మహిళా సభ్యురాళ్ల కుటుంబాలకు ధీమా కలిగించడం జరుగుతుందని మొగుళ్ళపల్లి ఏపిఎం రవివర్మ తెలిపారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలోని 64 లక్షల స్వయం సహాయక సభ్యులకు లోన్ బీమాగా రూ. 2 లక్షలు, ప్రమాద బీమాగా రూ.10 లక్షలు వర్తించే విధంగా ఇన్సూరెన్స్ పాలసీని రూపొందించినట్లు ఆయన తెలిపారు. అందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం తరపున మహిళా స్వయం సహాయక గ్రూప్ సభ్యురాలికి ఒక్కంటికి ప్రమాద బీమా ప్రీమియం రూ.150 చొప్పున రూ.96.53 కోట్లు, మరియు లోన్ బీమా ప్రీమియం రూ.78 చొప్పున రూ.50.41 కోట్ల రూపాయలను బీమాను అమలు పరిచే ఏజెన్సీలకు ప్రభుత్వం చెల్లించిందన్నారు. నాటి నుండి అనగా మార్చి 14 నుంచి సంవత్సర కాలం పాటుగా..బ్యాంకు రుణం పొంది..రెగ్యులర్ రీపేమెంట్ చేస్తున్న 60 సంవత్సరాల లోపు స్వయం సహాయక సభ్యురాళ్లకు ఈ భీమా వర్తిస్తుందని తెలిపారు. బీమా పాలసీ వలన అకాల మరణాలు సంభవించినప్పటికి మహిళా సంఘాలు కుంటు పడకుండా..వారికి వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటుందన్నారు. ఈ పథకాన్ని ప్రారంభించి..మహిళలకు వెన్నుదన్నుగా నిలిచే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఏఎన్ఎం సుమలతకు మాతృవియోగం

**-మృతదేహానికి ఘనంగా నివాళులర్పిస్తున్న కుమ్మరి సారయ్య**



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:
చిట్యాల సివిల్ ఆస్పత్రిలో ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్న సుమలత తల్లి అంతడుపుల రాధ మంగళవారం రాత్రి హన్మకొండలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో మృతి చెందింది. కాగా మృతదేహాన్ని తన గ్రామమైన మొగుళ్లపల్లి మండలంలోని వేములపల్లి గ్రామానికి తీసుకువచ్చారు. ఈ విషయాన్ని తన సన్నిహితుల ద్వారా తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు కుమ్మరి సారయ్య బుధవారం మృతదేహాన్ని సందర్శించి..మృతదేహానికి పూలమాలవేసి..ఘనంగా నివాళులర్పించారు. ఆమె ఆత్మ శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ